# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 24 నవంబర్ 2025 | 16 పేజీలు




ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే

## స్థాయికి ఎదగాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులవ్వాలి

వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం

7లో



## ప్రకృతి వరప్రసాదం.. పాపకొల్లు అటవీ ప్రాంతం..

నారేప, వెదురు, విలువైన వృక్ష సంపదకు నిలయం.. అటవీ ప్రాంత రక్షణ కోసం మరిన్ని చర్యలు అవసరం

2లో

జూలూరుపాడు, ప్రభాతవార్త : మండల పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతం. ఒకప్పుడు కాకులు కూడా దూర లేనంత దట్టమైన అడవులు కలిగిన ప్రాంతం. పాపకొల్లు అటవీ ప్రాంతానికి ఓ ప్రత్యేకత ఉండేది. రాజారావుపేట, పాపకొల్లు, గుండ్లరేవు, బేతాళపాడు గ్రామాల సమీపం వరకు అడవులు ఉండేవి. ఈ అడవుల్లో ఎన్నో రకాల వృక్ష జాతులు దట్టంగా ఉండేవి. రాజారావుపేట నుంచి ఏనుకూరు మండలంలోని కేసుపల్లి వరకు మరింత దట్టంగా అడవి విస్తరించి ఉండేది. కాలక్రమేణా అటవీ ప్రాంతం విస్తీర్ణం తగ్గిపోయింది. నిరుపేద కుటుంబాల జీవన మనుగడ కోసం ప్రభుత్వాలు సాగు కోసం అటవీ భూములను అప్పగించారు.



ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం

## ఒక చారిత్రాత్మక ఘట్టం..

దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం..

డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ..

ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో

కొత్తగూడెం, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు.

ప్రభుత్వ భూమితో

## పరిహాసం

పంచాయితీ భవనానికి స్థల దాతలు వారే నట

పట్టా పేరుతో పంచుకుంటున్నారు

రియల్ ఎస్టేట్ మాదిరి అమ్ముకుంటున్నారు...

అసలా భూమి ఎవరిది...



2లో

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త : ప్రభుత్వ భూమిని పట్టాగ చూపిస్తూ కొందరు దళారులు ప్రభుత్వం తోనే పరిహాసం ఆడుతున్నారు. వారి పరిహాసం ఏ స్థాయి కి చేరుకుందంటే కొత్తగా నిర్మించబోయే పంచాయితీ భవన్ కు కేటాయించిన భూమికి కూడా వారిచ్చిన దానమేనని బహిరంగంగా చెప్పుకునే స్థాయిలో ప్రభుత్వమే సిగ్గు పడేలా ఉంది . సాక్షాత్తు సదరు భూమి ప్రభుత్వానికే చెందినది అంటూ పలువురు తహశీల్దార్లు సర్వే చేసి రికార్డులు తయారు చేసినప్పటికి ఆ రికార్డులన్ని వాటంతట అవే మారిపోయి ప్రయివేట్ వ్యక్తికి పట్టా హక్కులు ఇచ్చేసాయట. పాత రికార్డులకు రెక్కలు వచ్చి హక్కులు మారాయి అని చెప్పి పంచుకుని అమ్ముకుంటున్న కొందరు వ్యక్తులు పలువురి జీవితాలతో అడ్డుకుంటున్నారు.

నెరవేరని రైతు బజారు లక్ష్యం..

## సమీకృత మార్కెట్ ఉన్నా సామాన్యుడి జేబుకు చిల్లే

మధిర, ప్రభాతవార్త : రైతులు పండించే కూరగాయలు స్థానికులకు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాటు చేసిన రైతుబజార్లు లక్ష్యానికి దూరంగా మారాయి... కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత మార్కెట్ లో రైతుకు సముచిత స్థానం లేని పరిస్థితి... మార్కెట్ భరోసా ప్రోత్సాహం లేక పల్లెల్లో పండుతున్న కూరగాయలు రైతులు ఖమ్మం విజయవాడకు తరలిస్తూ అమ్ముకుంటున్న పరిస్థితి... అవే కూరలు ఖమ్మం నుండి మధిర మార్కెట్ కు తెచ్చుకొని మారుబేరంగా అమ్ముకోవాల్సి వస్తుండడంతో సామాన్య ప్రజలకు కూరగాయల కొనుగోలు భారంగా మారింది...

మార్కెట్లో రైతులకు దక్కని స్థానం.. స్థానికంగా పండించిన కూరగాయలు ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు.. సమస్య పరిష్కారంపై దృష్టి సారించని అధికారులు




2లో

### ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం

# ఒక చారిత్రాత్మక ఘట్టం..

**దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం..**

**డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ..**

**ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ,1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్ల ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె. సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమితో పరిహాసం

**పంచాయితీ భవనానికి స్థల దాతలు వారే నట**

**పట్టా పేరుతో పంచుకుంటున్నారు**

**రియల్ ఎస్టేట్ మాదిరి అమ్ముకుంటున్నారు...**

**అసలా భూమి ఎవరిది...**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రభుత్వ భూమిని పట్టాగ చూపిస్తూ కొందరు దళారులు ప్రభుత్వం తోనే పరిహాసం ఆడుతున్నారు. వారి పరిహాసం ఏ స్థాయి కి చేరుకుందంటే కొత్తగా నిర్మించబోయే పంచాయితీ భవన్ కు కేటాయించిన భూమికి కూడా వారిచ్చిన దానమేనని బహిరంగంగా చెప్పుకునే స్థాయిలో ప్రభుత్వమే సిగ్గు పడేలా ఉంది . సాక్షాత్తు సదరు భూమి ప్రభుత్వానికే చెందినది అంటూ పలువురు తహశీల్దార్లు సర్వే చేసి రికార్డులు తయారు చేసినప్పటికి ఆ రికార్డులన్ని వాటంతట అవే మారిపోయి ప్రయివేట్ వ్యక్తికి పట్టా హక్కులు ఇచ్చేసాయట. పాత రికార్డులకు రెక్కలు వచ్చి హక్కులు మారాయి అని చెప్పి పంచుకుని అమ్ముకుంటున్న కొందరు వ్యక్తులు పలువురి జీవితాలతో ఆడుకుంటున్నారు.అసలు ఇంతకీ ఆ భూమి ఎవరిదో అధికారులే తేల్చ లేక పోతున్న సంఘటన పై ఈ కథనంభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలంలోని ప్రభుత్వభూములకు రెక్కలొచ్చేసాయి...ఒక్క పట్టా ఉంటే చాలు ప్రభుత్వ ఖాళీ జాగా ఎక్కడుంటే అక్కడ ఆ పట్టా రెక్కలు కట్టుకు వాలిపోతుంది...ఇది నాదే అమ్మకాలు పెట్టి ఎగిరి పోయి మరో జాగా వెతుక్కుంటుంది...ఆ రెక్కల బలం మొత్తం భూ మాఫియాకు కోట్లు కూడా బెడుతుంది. ఇదంతా కళ్లారా చూస్తూ కాలు కదపకుండా, కార్యాలయం దాటకుండా చోద్యం చూస్తున్నందుకు సంభధిత శాఖ పై మాఫియా కాసుల వర్షం కురిపించేస్తుంది. ప్రభుత్వ భూమిగా గుర్తించి వివిధ పథకాల అమలుకు కేటాయించి న భూములను పాత పట్టాలతో దర్జాగా కబ్జా చేయటానికి ఇది ప్రభుత్వ భూమి అని తమ శాఖ ముద్రతో పంచనామా చేసిన అధికారులే ప్రభుత్వానికి అడ్డం తిరిగి దొంగలకు భూములు అప్పగించేస్తున్నారు.సదరు భూములకు మార్కెట్ ధర అంచనా వేయడం ,10 నుంచి 20 శాతం తమ వాటాగా నిర్ధారించుకుని ముందే డబ్బులు మూట కట్టుకుంటున్న రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి,ప్రయివేట్ వ్యక్తులకు మధ్య తగాదా పెట్టేసి చాకచక్యంగా పక్కకి తప్పుకుంటున్నారు. ఇదే క్రమంలో ఇటీవల మణుగూరు మండల పరిధిలోని ముత్యాలమ్మ నగర్ పంచాయితీ కార్యాలయ భవనం కోసం కేటాయించిన భూమి కి యజమాని ఎవరు అన్న విషయం మండల వ్యాప్తంగా పెద్ద చర్చ కు తెరలేపింది. సమితిసింగారం రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 314 కు చెందిన ఈ భూమి వందలాది కుటుంబాలను వీధి పాలు చేసింది.తాజాగా పట్టా హక్కులతో ఆ భూమిలోకి ప్రవేశించిన ఓ వ్యక్తి మరో ముగ్గురు దళారులు గజాల లెక్కన భూములు అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్న క్రమంలో కొత్తగా పదుల సంఖ్యలో బాధితులు లక్షల రూపాయలు నష్టపోతున్నారు.సదరు భూమికి ఇంటీరియం ఆదేశాలు ఉన్నాయని చెపుతున్న అధికారులు అదే భూమిలో పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేయటం కొత్తగా ఆ భూమి సరిహద్దులతో జాగాలు కొన్న అమాయకులు పూర్తి హక్కులు ఎవరికి వస్తాయో అర్థం కాక తలలు పట్టుకు కూర్చున్నారు. గడిచిన 6 ఏళ్లుగా అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ముత్యాలమ్మ నగర్ పంచాయితీ భవనం నిర్మిస్తున్న భూమి రేపు మరిన్ని జీవితాలను ఛిద్రం చేయబోతుందో చూడాలి. ఈ వివాదం ఇంతగా పెద్దదిగా మార్చిన వారి గురించి మరో వార్తలో తెలుసుకుందాం



### ప్రకృతి వరప్రసాదం..

# పాపకొల్లు అటవీ ప్రాంతం..

**నారేప, వెదురు, విలువైన వృక్ష సంపదకు నిలయం..**

**అటవీ ప్రాంత రక్షణ కోసం మరిన్ని చర్యలు అవసరం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతం. ఒకప్పుడు కాకులు కూడా దూర లేనంత దట్టమైన అడవులు కలిగిన ప్రాంతం. పాపకొల్లు అటవీ ప్రాంతానికి ఓ ప్రత్యేకత ఉండేది. రాజారావుపేట, పాపకొల్లు, గుండ్లరేవు, బేతాళపాడు గ్రామాల సమీపం వరకు అడవులు ఉండేవి. ఈ అడవుల్లో ఎన్నో రకాల వృక్ష జాతులు దట్టంగా ఉండేవి. రాజారావుపేట నుంచి ఏనుకూరు మండలంలోని కేసుపల్లి వరకు మరింత దట్టంగా అడవి విస్తరించి ఉండేది. కాలక్రమేణా అటవీ ప్రాంతం విస్తీర్ణం తగ్గిపోయింది. నిరుపేద కుటుంబాల జీవన మనుగడ కోసం ప్రభుత్వాలు సాగు కోసం అటవీ భూములను అప్పగించారు. ఇంకా వేల ఎకరాల విస్తీర్ణంలో పాపకొల్లు అటవీ ప్రాంతం ఇప్పటికీ ఉంది. ప్రధానంగా రాజారావుపేట, పాపకొల్లు ప్రాంతంలోని అడవుల్లో నారేప, వెదురు వృక్ష సంతతికి ప్రసిద్ధిగా పేరు ఉంది. అడవుల్లోని ఎత్తైన గుట్టల సమూహంపై ప్రసిద్ధి చెందిన నారేప వృక్ష సంపద మానవాళికి వరప్రసాదం లాంటిది. ఇదే ప్రాంతంలో వెదురు జాతి కూడా విస్తరించి ఉండేది. మార్కెట్లో అప్పుడు నారేప, వెదురుకు మంచి డిమాండ్ ఉంది. సరిగ్గా 15 ఏళ్ల క్రితం వరకు అడవుల్లో కలప మాఫియా ఈ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. నారేప చెట్టు కలపకు మంచి డిమాండ్ ఉండటంతో మాఫియా ముఠాలు అప్పట్లో అడవుల్లోనే తిష్ట వేశాయి. నారేప చెట్టు చాలా బలమైనది, ఇది ప్రకృతి విపత్తులను సైతం తట్టుకుంటుంది. తడిసినా లేదా ఎండినా పాడవదు. చెదలూ, పగుళ్లు రాకుండా ఎన్నాళ్లైనా చెక్కుచెదరకుండా ఉంటుంది. ఈ చెట్టు తక్కువ కొమ్మలతో నిటారుగా పెరుగుతుంది. ఆధ్యాత్మికంలోనూ నారేప చెట్టుకు ఎంతో విలువ ఉంది. ఆలయాల ధ్వజస్తంభాల తయారీకి అత్యంత ప్రాచుర్యం పొందిన చెట్టు కూడా ఇది. ఇంతటి విలువైన వృక్షజాతి కావడంతో అక్రమార్కులు కొందరు కొన్నేళ్లపాటు ఇక్కడి చెట్లను నరికి దూరప్రాంతాలకు కలపను తరలించి కోట్లు గడించారు. ఇప్పటికీ అటవీ ప్రాంత గుట్టలపై నారేప వృక్షజాతి విరివిగా ఉంది. దీంతో పాటు వెదురు చెట్లు గుమ్ములు గుమ్ములుగా ఆ ప్రాంతమంతా విస్తరించి ఉండేవి. నాణ్యమైన వెదురు కావడంతో ఈ ప్రాంతం నుంచి అక్రమంగా తరలించుకుపోయారు. అప్పట్లో అటవీ ప్రాంత రక్షణ కోసం పని చేసిన కొంతమంది అటవీ ఉద్యోగులు కూడా అక్రమార్కులతో కుమ్మక్కైన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఒంటిబోళ్ళు, పాలకాలగుట్ట, సూదిగుట్ట, పచ్చారిబోళ్ళు, బొల్లిగుట్ట, కాత్రబోళ్ళు గుట్టల ప్రాంతమంతా ఓ అటవీ సామ్రాజ్యం. ఈ ప్రాంతంలోని మానవాళికి ప్రకృతి వరప్రసాదమైన నారేప, వెదురు వృక్ష సంపదను కాపాడేందుకు అటవీశాఖ మరిన్ని శాఖాపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



## సమీకృత మార్కెట్ ఉన్నా సామాన్యుడి జేబుకు చిల్లే

మొదటిపేజీ తరువాయి

కాగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించే ందుకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం తద నుగుణంగా మధిరలో రూ 4.5 కోట్లతో సమీకృత మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగింది. ప్రస్తుతం 2 1/2 ఏళ్లుగా ఈ భవనంలో కూరగాయల విక్రయాలను చేపడుతున్నప్పటికీ రైతులు నేరుగా పంటలను అమ్ముకునేందుకు అవకాశాలు లేకపోవడం తో కూరగాయల వర్తకులు మాత్రమే అమ్మకాలు చేస్తుండడంతో కూరగాయల ధరలు ఇతర మార్కెట్లతో పోలిస్తే ఎక్కువగా ఉంటుండడం గమనార్హం. మధిర టు ఖమ్మం టు మధిర తరహాలో మార్కెట్ కు కూరగాయలు గతంలో లాగా వ్యవసాయ మార్కెట్ శాఖ నియంత్రణ లేకపోవడంతో రైతులు తాము పండించిన పంటను ఖమ్మం విజయవాడ మార్కెట్లకు తరలించుకోవడం పరిపాటిగా మారింది. స్థానికంగా ఏర్పాటు చేసిన సమీకృత మార్కెట్లో సరైన యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడం రైతులకు అవకాశం కల్పించామన్న భ్రమను మాత్రమే అమలు చేస్తున్న పరిస్థితితో కూరగాయల రైతులు నేరుగా అమ్ముకునేందుకు సానుకూలంగా లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు పరోక్షంగా నష్టాన్ని కలిగించేదిగా మారింది. మధిర మార్కెట్ కు ఖమ్మం మార్కెట్ నుండి కూరగాయలు దిగుమతి చేసుకోవడం నిత్య కృత్యం. దీంతో మధిర ప్రాంతంలో పండిన పంటలను ఖమ్మం మార్కెట్కు తరలించి ఇదే రైతు అమ్ముకున్న పంటను అక్కడి మార్కెట్ రేటుకు కొనుక్కొని మధిర లో కొనసాగుతున్న కూరగాయల మార్కెట్లు రైతు బజార్లలో విక్రయాలు చేస్తుండడం ద్వారా సాధారణంగా పాతిక రూపాయలలో కిలో వచ్చే కూరలు 50 రూపాయలు వెచ్చించి కొనుక్కోవలసిన తప్పనిసరిపరిస్థితి. సాధారణంగానే వాతావరణ పరిస్థితులు వర్షాలు తుఫానుల ప్రభావం కూరగాయల సాగుపై ప్రభావం చూపడం తధానుగుణంగా కూరగాయల రేట్లు హోల్సేల్ మార్కెట్ లోనే కొంత హెచ్చుతగ్గులు ఉండడం సాధారణం. అయితే మధిర మార్కెట్ ను నియంత్రించే పరిస్థితులు లేకపోవడంతో నిత్యం అధిక ధరలు వెచ్చించే సామాన్య మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనుక్కోవలసిన పరిస్థితి. ఇది సీజన్ అన్ సీజన్ అనేది లేకుండా కొనసాగుతూ వస్తోంది. స్థానిక రైతులకు అవకాశం ఇవ్వాలి కూరగాయలు సాగు చేసే రైతులకు తగ్గిన ప్రోత్సాహం మార్కెట్ పరిస్థితులు మృగ్యం కావడం తో అనేకమంది కూరగాయల సాగుపై దృష్టి సారించిన పరిస్థితి నెలకొంది.గతంలో లాగా ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు నేరుగా తమ పంటలను మధిర మార్కెట్లో అమ్ముకునేందుకు ఏఎంసీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాగే ఖమ్మం మార్కెట్ ను అనుసరిస్తూ మార్కెట్లో ధరలను నిర్ణయించి ఆ మేరకు విక్రయాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతులకు మార్కెట్ భరోసా కల్పించి, పంటల సాగును చేపట్టేలా అధికార అధికార యంత్రాంగం సానుకూ ల పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగేరైతు బజార్లు ఏర్పాటు చేయడం ప్రస్తుత సమీకృత మార్కెట్ల ద్వారా విక్రయాలు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన కూరగాయల అందాలన్న లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా, ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆగి ఉన్న లారీ ని ఢీ కొట్టిన ఆటో ఐదుగురికి తీవ్ర గాయాలు



కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

నడిరోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీ కొట్టిన సంఘటనలో ఆటోలో ఉన్న ఐదు గురికి తీవ్ర గాయాలు అయ్యాయి.అందు కు సంబంధించిన వివరములు ఎస్సై పి. శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ రైల్వే లో పనిచేస్తున్న భూక్యా విజయకుమార్, అతని భార్య రోజా వారి కుమారులు విరాజ్, రోషన్ అందరు కలిసి కామేపల్లి మండలంలోని బర్లగూడెం లో వారి సమీప బంధువు ఇంటి వద్ద ఫంక్ష న్ ఉండగా హైదరాబాదు నుండి రాత్రి ట్రైన్లో బయలుదేరిన వారు తెల్లవారుజా మున కారేపల్లి రైల్వే స్టేషన్ లో దిగారు. అక్కడినుండి బర్లగూడెం వెళ్లడానికి ఆటో కిరాయికి మాట్లాడుకొని ఆటోలో వెళుతుం డగా పాత లింగాల ఎక్స్ రోడ్డు సమీపం లో తెల్లవారుజాము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా లారీ డ్రైవర్ లారీని నిలిపి ఉంచడంతో మంచు ఉండటంతో ఆటో డ్రైవర్ వినోద్ కు లారీ కనిపించక పోవ డంతో లారీని ఢీకొట్టాడు.దీంతో ఆటో డ్రైవ ర్ తో పాటు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు అందరూ ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.వారిని 108 వాహనం ద్వారా ఖమ్మం హాస్పిటల్ కు తరలించగా వారికి సీరియస్ గా ఉండటంతో మెరుగై న వైద్యం కోసం హైదరాబాద్ తరలించా రు.నిరక్ష్య ్యంగా ఎలాంటి జాగ్రత్తలు పాటిం చకుండా లారీని నిలిపి ఉంచిన బయ్యా రం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ కోటా రవీందర్ రెడ్డి పై భూక్య హోబానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారు గార్ల మండలం మర్రి గూడేం గ్రామానికి చెందిన వారిని ఎస్సై వెల్లడించారు.

## బాలాజీ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

s కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:



బాసిత్ నగర్ గ్రామానికి చెందిన కానిస్టే బుల్ ధారావత్ బాలాజీ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మేకల మల్లిబాబు యాదవ్, ఽ ధనియాకుల హనుమంతరావు, తోటకూరి శివయ్య,వ మాళోత్ బావుసింగ్,గుగులోత్ గబ్రు, రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, షేక్ పత్తే మహ్మద్,వ దమ్మాలపాటి సత్యనారయణ, గుజ్జర్లపుడి రాంబాబు, మాలోత్ సరిరాం నాయక్, బాలు, దేవేండ్ల రామక్రిష్ణ,కనకపుడి వీర స్వామి,బానోత్ నర్సింహ నాయక్,బాలు నాయక్ పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యే కోరం కనకయ్య పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.రోడ్డు ప్రమాదంలో గాయ పడిన దంతోజీ వెంకటాచారిని పరామర్శించారు. ముచ్చర్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

సుధాకర్ కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి రైతు వేదికలో సోమవారం ఉదయం 10 గంటలకు కళ్యాణ లక్షి ్మ లబ్ధిదారులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు.లబ్ధిదా రులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 25 న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

కొత్త లింగాల, ముచ్చర్ల గ్రామాల్లో ఈనెల 25న మధ్యాహ్నం 1.30 గంటలకు కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగో లు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, సీఈఓ గాదె నాగయ్య ఆదివారం తెలిపా రు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభి స్తున్నట్లు తెలిపారు.పాలకవర్గ సభ్యులు,రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు

## వనజీవి బయోపిక్‌లో నటించేందుకు యువకులకు అవకాశం



తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత, దివంగత వనజీవి రామయ్య బయోపిక్ కథాంశంతో నిర్మిస్తున్న సినిమాలో నటించడానికి తల్లాడ మండలంలో కొందరికి అవకాశం దక్కింది. ఈ మేరకు దాసరి వీరభద్రరావు, దాసరి పద్మ యువజన సమాఖ్య సభ్యులకు సమాచారం అందగా ఈ సినిమా హిరో బ్రహ్మాజీ, నటి నాగమణి, దర్శకుడు వేముగంటి, నిర్మాతలను కలవగా వనజీవి రామయ్యకు కలెక్టర్ ద్విచక్ర వాహనం బహుకరించే అవకాశాన్ని యువకులకు కల్పించారు.

## వాగులో ఈతకు వెళ్ళి బాలుడు మృతి

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట పట్టణంలోని దొంతికుంటకు చెందిన బాలుడు ఆంధ్రాలోని కామయ్యపాలెం సమీప సంగంవాగులో ఈతకొట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తుమరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దొంతికుంటకు చెందిన కొంత మంది యువకులుఆదివారం సంగంవాగు వద్దకు వెళ్ళగా స్నానానికి దిగిన ముగ్గురు వాగులోమునిగిపోతుండగా కేకలు వేశారు. ఆ సమయంలో సమీపంలో ఉన్న మేకల కాపరులు,వ్యవసాయ దారులు ఇద్దరిని బయటకు తీయగా జి యశ్వంత్(15) వాగులో మునిగి చనిపోయాడు. దీంతో దొంతికుంటలో విషాద చాయలు అలముకున్నాయి. సరదాగా వెళ్ళినబాలుడు విగతజీవిగా ఇంటికి తిరిగి రావడంతో తల్లిదండ్రుల, కుటుంభీకుల రోదనలు స్థానికులను కంటతడిపెట్టించాయి.

## నేటి నుండి ఉదయం 9 నుండి 1గంట వరకూ విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట పట్టణ పరిధిలో నేటి నుండి ఆరు రోజుల పాటు విద్యుత్ అంతరాయంఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులుఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట పట్టణంలో నూతన కరెంట్‌టవర్స్‌పై 33కెవి, ఎల్‌టి వైర్స్, పాత పోల్స్ తీసి కొత్త పోల్స్ వేయడంజరుగుతుందని ఇందులో భాగంగా నేడు అనగా సోమవారం నుండి శనివారం వరకూ అనగా (24.11.2025 నుండి 29.11.2025 ) వరకూ వినాయకపురం రోడ్‌లోని పోలీస్‌స్టేషన్ నుండి పెద్ద రైస్‌మిల్ వరకూ గల ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ వీధి,దండబత్తుల బజార్, గాంధీ బొమ్మ సెంటర్, ముస్లిం బజార్, చిన్నంశెట్టిబజార్, తూర్పు బజార్, వడ్డెర బజార్, అంబేద్కర్ నగర్, గౌడ బజార్,తిరుమల నగర్, శివయ్య గారి బజార్, గుర్రాల చెరువు రోడ్ బజార్ కు ఉదయం9గం నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్ర సిపిఐదే.

' కొణిజర్ల నవంబర్ 23 ప్రభాత వార్త:

వందేళ్ల భారత కమ్యూనిస్టు పార్టీ,సుదీర్ఘ పోరాటాల ద్వారా లక్షలాదిమంది ప్రజల ప్రయోజనాల లక్ష ్యంగా,పోరాడిన వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన సిపిఐ మహాసభకు పెద్ద ఎత్తున డిసెంబర్ 26న ఖమ్మం కదిలి తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు ఆదివారం గోపారం గ్రామంలో సిపిఐ ఇంటింటా విస్తృత ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు బిజెపి మోడీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ కార్మికకర్షిక,వ్యతిరేక విధానాలపై



ఐ క్య ం గా ఉద్యమించాలని వారు తెలిపారు ఈ కార్యక్ర మంలో సిపిఐ మ ం డ ల కార్యవర్గ సభ్యులు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పిట్టల రాంబాబు నాయకురాలు పిచ్చమ్మ,వెంకటి ఆశీర్వాదం బిక్షం రమాదేవి తదితరులు పాల్గొంటున్నారు

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు.



.సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరుయువకులకు మండలంలో రెండు వేర్వేరుప్రదేశాల వద్ద రోడ్డు ప్రమాదం జరగటంతో తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం జరిగింది. సమీప గ్రామస్తులు సంఘటన జరిగిన వెంటనే 108 కి సమాచారం ఇవ్వటంతో సకాలంలో సిబ్బంది వచ్చి ప్రమాదాన్ని గురైన ఇద్దరు వ్యక్తులకు ప్రాథమిక చికిత్స అందించి సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. 108 అందించినవివరాలు ప్రకారం మండల పరిధిలోని కొత్త జగనాథపురం గ్రామానికి చెందిన కొరస భరత్ సత్తుపల్లి నుండి ద్విచక్ర వాహనంపై చెరుకుపల్లి వెళుతుండగా ఎదురుగా గొర్రె రోడ్డు దాటుతుండటంతో దాన్ని ఢీ కొట్టి రోడ్డుపై పడటంతో భరత్ కు తీవ్ర గాయాలయ్యాయి. సత్తుపల్లి మసీదు రోడ్డుకు చెందిన ఎస్ హేమంత్ కిష్టారం గ్రామం లోని అమ్మమ్మ ఇంటికెళ్లి తిరిగి సత్తుపల్లి వస్తుండగా సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద డివైడర్ను ఢీకొట్టంతో హేమంత్ కు తీవ్ర గాయాలైనవి. సమాచారం ఇవ్వడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలెట్ ఏకాంత సంఘటన ప్రదేశానికి వచ్చి ప్రాథమిక వైద్య చికిత్స అందించారు. 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఆవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్ నేతృత్వంలో 108 సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సేవలు అందిస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెనుబల్లి, నవంబర్ 23, ప్రభాతవా

పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శనివారం రాత్రి లంకపల్లి గ్రామ శివారులో నడుచుకుంటూ రోడ్డు పై వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి విఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో మృత దేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ మార్చురికి తరలించారు. మృతుడు దగ్గర ప్లాస్టిక్ సంచిలో వున్న చిత్తు కాగితాలు, కాళీ డ్రింక్ బాటిల్స్ బట్టి మృతుడు ఇతర రాష్ట్రానికి చెందిన యాచాకుడిగా అనుమానిస్తున్నారు.

## నేటి నుండి గంగా పార్వతి ఆలయంలో పూజలు ప్రారంభం

తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

తల్లాడలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠా బ్రహ్మోత్సవం మరియు 16 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాకుంభాభిషేకం కార్యక్రమం ఈ నెల 24 నుండి 26 వరకు తల్లాడ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 24 న మంగళతోరణాలంకరణ, విఘ్నేశ్వరపూజ, 25న విఘ్నేశ్వర పూజ, 26న గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, 16 అడుగుల సుబ్రహ్మణ్యస్వామివారికి మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు, అనంతరం గం. 12 లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కంచర్ల సతీష్ తెలిపారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ఉదయం 10 గంటలకు పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు. రైతు వేదికలో చీరలను పంపిణీ,కళ్యాణ లక్షి ్మ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా పంపిణీ చేస్తారని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని

## అద్దె ప్రాతిపదికపై దుకాణాల సముదాయం వేలం ప్రకటన

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఐదు దుకాణాలను విడివిడిగా అద్దెకు ఇచ్చుటకుగాను సీల్డ్ టెండర్లు కోరుచున్నారు. దరఖాస్తులు 24-11-2025 నుండి 26-11-2025 సాయంత్రం 5 గంటల వరకు ఇవ్వబడును. " అఖరి తేది 27-11-2025 మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్‌దార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగతా వివరాలను కార్యాలయం పనిదినాల్లో సంప్రదించగలరు.

ఇట్లు :

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ సత్తుపల్లి

# డిఆర్డిఏ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

**- ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన పొదెం, డా. తెల్లం**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

భద్రాచలం ఎంపిడిఓ కార్యాలయం నందు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( డిఆర్డిఏ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం వీరయ్య హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనియమని,మన రాష్ట్రంలోని చేనేత కార్మికులచే తయారు చేయబడిన చీరలను మన రాష్ట్ర మహిళలకు అందజేయడం శుభపరిణామం అని,మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం



ఎన్నో మంచి పథకాలను అందిస్తుంది. వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని తెలియజేశారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్యలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానానికి బియ్యం వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి లక్షీ   ్మనగరం గ్రామానికి చెందిన ఒక భక్తుడు 10 టిక్కీల బియ్యాన్ని ఆలయ వ్యవస్థాపకడు శివనాగస్వామికి ఆదివారం అందజేశారు.



లక్షీ   ్మనగరం గ్రామానికి చెందిన కోట్ల గోపాలకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోట్ల రమేష్ రెండు వందల అరవై కేజీల బియ్యాన్ని చిన్న అరుణాచల క్షేత్రంలో భక్తుల కొరకు నిర్వహించే అన్నదానానికి అందించారు.ప్రతి ఏటా వారి తండ్రి జ్ఞాపకార్థం నరసాపురం దేవాలయానికి బియ్యాన్ని అందిస్తుంటారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమానికి ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆ భక్తుడిని శాలువతో సన్మానించారు.

# ఏడుగురు మావోయిస్టులు అరెస్టు

**- పేలుడు పదార్థాలు స్వాధీనం**

చర్ల, నవంబర్ 23,( ప్రభాతవార్త ):




చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నం కండక జాపెలి అటవి ప్రాంతంలో 210 కోబ్రా సంయుక్త దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా అటవిప్రాంతంలో అనుమాన స్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద పేలుడు



పదార్థాలు లభ్యం అయ్యాయి.అదే విధంగా భూపాలపట్నం మట్టిమర్కా ప్రధాన రహదారి లో వాహనాలు తణికీలు చేస్తుండగా మరో ఇద్దరు మావోయిస్టు అదుపులోకి తీసుకున్నారు.వీరి వద్ద నుండి టిఫిన్ బా.బు డిటోనేటర్ ఎలక్ట్రికల్ వైర్ కార్డ్ క్స్ వైర్ తో పట్టుబడినట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.అదుపులోకి తీసుకున్న వారిలో కమలు ఓయం ఉర్సా లక్ష ్మణ్ ( మోసాలా ఆర్.సిపి గార్డు )డిప్యూటి కమాండర్ లేకమ్ ఐతు ( మోస్లా ఆర్.సి.పి డికే ఎంస్ ) సభ్యుడు ఓయం లచ్చు( జనతన సర్కార్ సభ్యుడు) పాండ్రు ఉర్సా (   ఆర్.సి పి) సభ్యుడు పిచ్చి లక్షీ   ్మనారాయణ చిడెం లక్ష ్మణ్ ఉన్నట్లు వెల్లడించారు.

# ఘనంగా గురుస్వాములకు పాదపూజ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లక్షీ   ్మనగరం గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర పీఠం 40 మంది అయ్యప్పల ఆధ్వర్యంలో జీరి సత్యనారాయణ, అల్లాడి వెంకటేశ్వరరావు, రాజు, కాకి భాస్కర్ గురు స్వాములకు పూలమాలలు సాల్వాలతోను సత్కరించి పాద పూజా ఘనంగా నిర్వహించారు. 2006 నుండి అయ్యప్ప స్వామి వారి దీక్ష మొదలుపెట్టి నేటి వరకు ప్రతి సంవత్సరం 40 మంది స్వాములకు అయ్యప్ప మాల వేయించి స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించే గురుస్వాములకు పాదపూజ నిర్వహించడం జరిగింది. అనంతరం రాము స్వామి దంపతులు స్వాములకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షపరులు, శివయ్య దీక్షాపరులు,భవాని దీక్షపరులు ,బాబా




దీక్షాపరులు, వాకచర్ల బుజ్జి, లక్షి   ్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రాని ఇందిరమ్మ ఇండ్లు

**- బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్**

చర్ల ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ చర్ల మండల నాయకులు ఉప్పరి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యల పై పంచాయతీ లోని గ్రామాలను బిజెపి నేతలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నూప రమేష్ మాట్లాడుతూ... గన్నవరం గ్రామం లో ఉన్న అర్హులను గుర్తించకుండా అధికారులు నిరక్ష   ్యంల్ల వహించారని తెలిపారు. మారుమూల గ్రామాలలో మండల అధికారులు ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ అభ్యర్థుల కు కేటాయించడం పై నూప రమేష్ మండిపడ్డారు. ఈ పంచాయతీ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం. కార్యదర్శులు శ్రీనివాస్ చారి. మాధవరావు.ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మ రాజు. పర్సిక వినయ్. కల్లూరి సావిత్రి పి. భద్రమ్మ. సారమ్మ వాసం కృష్ణ పి సుశీల తదితరులు పాల్గొన్నారు.




# 24న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఐఎంఎల్ మాసలైన్ పార్టీ పిలుపు**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :




నవంబర్ 24న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఆర్ గ్యారంటీల హామీ తో పాటు అనేక వాగ్దానాలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని,రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా డిసెంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నదని,సంబరాలు మారుమోగుతాయేమోగాని ప్రజల బతుకులు మాత్రం మారలేదు అని విమర్శించారు. ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అదేవిధంగా ఈ సంవత్సరం అతి వర్షాల వలన పత్తి వరి మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన ఈ సమయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోకపోగా పంటల బీమాను అమలు చేయలేదని, పండిన కొద్దిపాటి పంటలను కొనుగోలు చేయుటకు నిబంధనల పేరుతో రైతులను ముప్పు తిప్పలు పెట్టడం దుర్మార్గంమని ఆయన దుయ్యబట్టారు.ఇట్టి పరిస్థితుల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ (ప్రజాపంథ )రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 24వ తేదీన కలెటరేట్లు ముందు ధర్నాలు ప్రదర్శనలు జరపమని పిలుపునిచ్చిందని,ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని నిర్ణయించిందని ఆయన అన్నారు. ఈ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు,రైతాంగం అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకురాలు కెచ్చల కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయన్న మునిగల శివ ప్రశాంత్, మునిగిల మహేశ్వరి, భాస్కరు, కుమారి, శారద, శాంతక్క, రామ, పిరదోసు, షకీరా ,నసీమా, కృష్ణకుమారి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గోదావరి నది కరకట్ట పక్కన గల కళ్యాణకట్ట కింద మెట్ల భాగాన ఒక గుర్తు తెలియని మగవృద్ధుని శవాన్ని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీ నందు భద్రపరిచారు. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... మరణించిన వృద్ధుని వయసు 65 నుంచి 70 సంవత్సరాల మధ్య ఉంటుందని, తెల్లని జుట్టు, గడ్డంతో బక్క పలుచుగా ఉన్నాడని, పింక్ కలర్ షర్టు, బ్లాకు రెడ్ వైట్ పట్టీలు గల అల్లని దుప్పటి కప్పుకొని కళ్యాణకట్ట కింద భాగం మెట్ల వద్ద పడుకొని ఉన్నాడని, ఇట్టి మృతదేహం పక్కన ఎటువంటి ఆధారాలు లేవని, చుట్టుపక్కల వారిని విచారించగా వృద్ధుడు గత కొంతకాలంగా ఈ పరిసర ప్రాంతాల్లోనే భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడని తెలిపారని ఉన్నారు. శీతాకాలం దృశ్య సరైన వసతి, దుస్తులు, ఆహారం లేనందున మరణించి ఉంటాడని అభిప్రాయపడ్డారు. కావున మృతుని ఆచూకీ తెలిసినవారు పట్టణ పోలీస్ స్టేషన్ ను కానీ, 8712682105, 8712682106, 8712682160 నెంబర్లను కానీ సంప్రదించాలని సూచించారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శం

- ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్ ,నవంబర్ 24, ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పినపాక నియోజకవర్గం అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఇప్పటికే ఆడబిడ్డలకు వరంగా పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. అందుకే ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల చేనేత చీరల నీ రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలకు అందించేందుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రెండు సంవత్సరాల వ్యవధిలోని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా తొలిత ప్రారంభించిన పథకం ఉచిత ఆర్టీసీ ప్రయాణం అని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్ పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి పేదోడి ఇంటికల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి దఫలో ఇప్పటికే పలువురు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని దళారులు మాట నమ్మి మోసపోవద్దు అని మరోసారి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు నేరుగా తనని కలవాలని అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అర్హులై ఉంటే తప్పకుండా ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని భరోసా ఇచ్చారు. ఇంటింటికి సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని మన ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



అందించామని ఇంకా కావలసినవారు ఎవరైనా ఉంటే తాసిల్దార్ కి అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు. ఆడబిడ్డలకు చీరలు అందించటం ఆనందంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలు అందించారని మన ప్రభుత్వం మన తెలంగాణలోనే సిరిసిల్లలో నేతన్నలు తయారు చేసిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడబిడ్డకు చీరను అందించనున్నామని పేర్కొన్నారు . మండల వ్యాప్తంగా 12,195 మంది డ్వాక్రా మహిళా సభ్యులు ఉన్నారని మొదటి దఫలో 9840 చీరలు మండలానికి చేరాయని ప్రతి గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాలకు వారి వివో ఏల ద్వారా ప్రతి ఇంటికి చీరలు అందిస్తారని తెలియజేశారు. మొదటి దఫాలో రానివారికి రెండవ దఫాలో చీరలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క వివో ఏ సభ్యురాలిని పిలిచి చీరలను పంపిణీ చేశారు. మండలంలోని 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులు అందించారు. 18 మంది సీఎం సహాయనిధి ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 780000 విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన్ సతీష్, ఏపీఎం హేమంతిని, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు రాజశ్రీ, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజ్, నాయకులు చల్లా వెంకటనారాయణ, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భజన ప్రసాద్, సారెడ్డి అశోక్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు హరీష్ యాదవ్, ఇంగువ రమేష్, దాసరి సాంబ, కిషోర్ , భాస్కర్ రావు, వెంకట్రామిరెడ్డి, సిర్ర ప్రభాకర్, పందు,కార్యకర్తలు , సీసీలు తులసి, రాంబాబు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్స్ అమలుపై కార్మిక సంఘాలకు అవగాహన సదస్సు

కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:



కొత్తగూడెంలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారి బృంద సభ్యులతో నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు పై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దిశానిర్దేశంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో నూతన జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ బృంద సభ్యులతో (కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియా) ఏజెంట్, ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, ఫిట్ ఇంజనీర్స్, సేఫ్టీ ఆఫీసర్స్, వెల్ఫేర్ ఆఫీసర్స్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్, యూనియన్ ప్రతినిధులు, అధికారులతో నూతనంగా ప్రవేశపెట్టిన సార్ నాలుగు లేబర్ కోడ్స్ అమలు పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారి బృంద సభ్యులను పుష్పగుచ్చంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, సత్తుపల్లి జనరల్ మేనేజర్ గార్లు స్వాగతం పలికారు. కొత్త చట్టాలు అమలులోకి రావడంతో కార్మిక నిబంధనలు, కార్మికుల సంక్షేమం మెరుగవుతాయని, దేశీయ పరిశ్రమలు, బలోపేతం అవుతాయని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనంలో భాగంగా మారుతున్న పరిస్థితులు, పని తీరుకు అనుగుణంగా శ్రామిక వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ కార్మిక చట్టాల సంస్కరణ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. అనంతరం సంబంధిత సూపర్వైజర్ స్టాఫ్ మరియు యూనియన్ ప్రతినిధులు, అధికారులతో నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ అమలు పై వారి సలహాలను సూచనలను అడిగి తెలుసుకుని వారికి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వారికి వివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.సనత్ కుమార్ , డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), కమలేష్ కుమార్ వర్మ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), జీఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, సత్తుపల్లి జీఎం చింతల శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి చిలక రాజయ్య, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్.ఓ.టు జీఎం జీవి కోటిరెడ్డి, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, మరియు కొత్తగూడెం అండ్ సత్తుపల్లి ఏరియా లోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలోని ఉన్నతాధికారులు, అధికారులు, సూపర్వైజర్స్ స్టాఫ్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మర్ల వన సమారాధన

భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :

సమాజంలో కుమ్మర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు. ఆదివారం భద్రాచలం శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమ్మర్ల వన సమారాధన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.... పద్మశ్రీ వనజీవి రామయ్య లాంటి వారు కుమ్మర్లకు వన్నె తెచ్చారని అన్నారు. హక్కుల పరంగా కుమ్మర్లకు ప్రభుత్వం తరపున అందాల్సిన ఫలాలపై అసెంబ్లీలో చర్చిస్తానని తెలిపారు. వృత్తిదారులు కుండల తయరీకి మట్టి కోసం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో మాట్లాడతానని తెలిపారు. బీసీ ఐక్యవేదిక భద్రాచలం అధ్యక్షులు బొల్లిశెట్టి రంగారావు మాట్లాడుతూ... బీసీ బి గా ఉన్న కుమ్మర్లు సమిష్టితో రాజకీయంగా ఎదగాలని అన్నారు. బీసీ ల రాజ్యాధికారమే, ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు



గంగాధర వీరయ్య, గౌరవ అధ్యక్షులు నిమ్మనగొట్టి రవికుమార్, అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, ప్రధాన కార్యదర్శి ఇందారపు లక్ష్మణ్, కోశాధికారి విజ్జిగిరి రవి తేజలను, ఉపాధ్యక్షులు గంగాధర సతీష్, రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శులు కూనరపు పాపారావు, దాడిపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కొలిచలం నవీన్, ఆషాఢపు నవీన్, శ్రీరాముల రాము, బొడ్డిపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తోట దేవి ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపిన వినోద్

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా నియమితురాలైన తోట దేవి ప్రసన్నకు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలిగినిడి వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కొత్తగూడెంలోని దేవి ప్రసన్న నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్టీ కోసం కష్టపడి మహిళకు పార్టీ గుర్తించి ప్రతిష్ట గల పదవిని కట్టబెట్టడం శుభ పరిణామమని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. ఆయన వెంట భద్రాచలం యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## డిఆర్డిఏ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

- ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామం లోని పాఠశాల నందు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిరుపేద మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమం



చేయడం అభినందనియమని,మన రాష్ట్రంలోని చేనేత కార్మికులచే తయారు చేయబడిన చీరలను మన రాష్ట్ర మహిళలకు అందజేయడం శుభపరిణామమని తెలిపారు.

# పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**- ఈ నెల 25వ తేదీన టెండర్ కం-బహిరంగ వేలములు**

**పాల్వంచ టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**





మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదేవిధంగా దేవాలయ దేవాలయ ఆవరణలోని ఆవరణలోని శ్రీ శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవు చెవుగాని పాపారావులు

# ఘనంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు

**పాల్వంచ టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**





పాల్వంచ పట్టణంలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం ఆరు గంటలకు స్థానిక దమ్మపేట సెంటర్ నుంచి నటరాజ్ సెంటర్, అల్లూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్ టుకె రన్ ను ముఖ్యఅతిథిగా హాజరైన స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు కేకును కట్ చేసి ప్రతిజ్ఞ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గల ఆటో స్టాండ్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ... ప్రతిజ్ఞ దివాస్ అనగా జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజును స్వేరోస్ దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ దివాస్ గా జరుపుకోవటం ఆనువాయితీగా వస్తుంది. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లి సామాన్యులను సైతం విద్యను అందించి ఎవరెస్ట్ నుండి సముద్ర గర్భంలోకి పిల్లలని పంపించిన గొప్ప యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజును దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం మాకు ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రకటించడం జరిగింది ఈరోజున ప్రతి సంవత్సరం ఒక ప్రతిజ్ఞను తీసుకొని స్వేరోస్ అందరూ దేశ వ్యాప్తంగా దానిని అమలు చేస్తారు ఆర్ఎస్ ప్రవీణ్ విద్య ద్వారానే పేద పిల్లల జీవితాలు మారుతాయని విశ్వసించిన మహానుభావుడు, మనం అందరం కలిసి ప్రవీణ్ ఆశయాలను కొనసాగిస్తూ...అక్షరంఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవం అనే స్వేరోస్ ధ్యేయాలతో సమానత్వ సమాజ నిర్మాణం వైపు ముందుకు సాగుతు మహనీయులు కలలుగన్న కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జైభీమ్ రవీందర్, సీనియర్ స్వేరో తాళ్లూరి హరిబాబు, సీనియర్ స్వేరో ఇసనపల్లి నాగరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు వానపాకుల నాగరాజు, అశోక్, శేషు, రామ్ నివాస్ , సాయిరాం, పుష్ప లికిత భావన త్రివేణి దీపిక, చందన, తదితర స్వేరోలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు భగవాన్ శ్రీ పుట్టపర్తి సాయిబాబా 100వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి ప్రేమ, సేవామార్గాన్ని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని అన్నారు.

సాయిబాబా ఆధ్యాత్మిక, సామాజిక సేవలకు గుర్తుగా ఈ శత జయంతిని శత వర్ష జన్మోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాయిబాబా స్థాపించిన విద్యా సంస్థలు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, తాగునీటి



పథకాలు మానవాళికి మార్గదర్శకాలుగా నిలిచాయని వక్తలు తెలిపారు. బాబా బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ మానవ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో హారికకు బంగారు పతకం...

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్.జి.యఫ్. అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటిల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు నివాసి గంధం హరిక బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హరిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నేడు హైదరాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటిల్లో వరుసగా వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి నేషనల్ పోటిలకు అర్హత సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు లో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హరిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్ పై ఆసక్తి చూపడంతో వ్యవసాయ దారుడైన తండ్రి బాలరాజు, ప్రభుత్వ టిచర్ అయిన సుజాత కూతురు హరికను ప్రోత్సహిస్తు ప్రముఖ రెజ్లింగ్ కోచ్ కాశీ



హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. అంచెలంచెలుగా ఎదుగుతు హరిక నేడు రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ అండర్ 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హరిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యం అని గంధం హరిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ హరిక కృతజ్ఞతలు తెలిపింది.




# డీసీసీ అధ్యక్షురాలు దేవీ ప్రసన్నను అభినందించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**



ఇటీవల ఏఐసిసి ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. ఆదివారం ఆమె స్వగృహంలో దేవి ప్రసన్న ను శాలువా బొకేలతో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నిబద్ధతతో పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషిచేసి నందువలనే దేవిప్రసన్న ను డిసిసి అధ్యక్షురాలు గా అధిష్టానం ఎంపిక చేసిందని కొత్వాల అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, నాయకులు ఏనుగుల అర్జునరావు, వై వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులు : తూము చౌదరి

**- డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు ఘన సన్మానం**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ అధిష్టానం భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న ను నియమించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి హర్షం వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్నను తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధేయత, సీనియారిటీ కలబోతే ప్రామాణికంగా భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలికి డీసీసీ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు ఈ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కొంచం ఆలస్యమైన కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో పదవులు వస్తాయని, ఇందుకు నిదర్శనం గతంలో గ్రంధాలయ చైర్మన్ గా పసుపులేటి వీరబాబుకు, నేడు డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న కు పదవులు దక్కడమేనన్నారు. పార్టీ నమ్మకంతో వీరికి పదవులు కట్టబెట్టిందని పేర్కొన్నారు. పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ నూతన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూణ్ణె శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, అఫ్సర్ ఖాన్, దళిత హక్కుల నాయకులు అంతడపుల.కృష్ణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, ముద్దంగుల.శేఖర్, బీసీ నాయకులు ఉయ్యూరు.శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు





మధిర నవంబర్ 23 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. మధిర మండల పరిధిలోని ఇల్లందులపాడు దెందుకూరు గ్రామాల మధ్య ఆదివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఇల్లందులపాడు గ్రామంలో నివాసం ఉంటూ కార్పెంటర్ గా జీవనం సాగిస్తున్న తాటికొండ వరుణ్ (32) తన సహాయకుడు దెందుకూరు గ్రామస్తుడైన చీమకుర్తి మనోహార్ (19) ఇరువురు తమ ద్విచక్ర వాహనంపై దెందుకూరుకు వెళుతున్న క్రమంలో ఎదురుగా వేగంగా వచ్చిన తార్ జీప్() ఢీకొనడంతో అక్కడికక్కడే వరుణ్ మృతి చెందాడు. మనోహార్ తలకు తీవ్ర గాయం అయింది. ప్రమాదం జరిగిన విషయాన్ని గుర్తించిన స్థానికులు హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి వీరిని తరలించారు. వరుణ్ మృతి చెందగా, మనోహార్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు అతన్ని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మృతుడు వరుణ్ గుంటూరు జిల్లా నగరాలు గ్రామానికి చెందిన వాడు. కార్పెంటర్ వృత్తిని చేసుకుంటూ జీవనం సాగించేందుకు ఇల్లందులపాడు గ్రామంలో భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఈ ప్రమాదంతో ఇరువురు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ప్రమాదానికి కారణమైన కార్ జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన యువకులు మద్యం సేవించి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సానికుల ఆరోపణ. ప్రమాదం జరిగిన తర్వాత సదరు యువకులు పరారు కాగా, ఆ వాహనానికి చెందిన నంబర్ ప్లేట్ సంఘటనా స్థలంలో లభ్యమైనది. ప్రమాద సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సామూహిక వనబోజనాలు విద్యార్థులకు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుటకు దోహదపడతాయి

- హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డా.తిమ్మిడి నాగరాజు
- వేంసూర్‌లో హాస్టల్ విద్యార్థులతో వనబోజనాల కార్యక్రమం



వేంసూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:

సామూహిక వనబోజనాలు విద్యార్థులకు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుటకు దోహదపడతాయని,వేంసూరు ఎస్సీ వసతిగృహ సంక్షేమ అధికారి డా.తిమ్మిడి నాగరాజు పేర్కొన్నారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పిలుపులో భాగంగా వేంసూరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులతో డా.తిమ్మిడి నాగరాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రగుంటపాడు ప్రాంతంలో ఆదివారం రోజు వనబోజనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఆటలు ఆడుతూ,పాటలు పాడుతూ,డ్యాన్సులు చేస్తూ ఆనందించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో కుల,మత సామరశ్యాన్ని సామాజిక చైతన్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు అమీన్,అమాన్,సాయి,మోలానా,రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులవ్వాలి
- వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం




ఖమ్మం, నవంబర్ 23, ప్రభాతవార్త:



జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొని అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో ఎన్.సి.సి. సంస్థ పని చేస్తుందని, ఇందులో భాగస్వామ్యం కావడం విద్యార్థుల అదృష్టమని అన్నారు. క్రమశిక్షణ, దేశం గొప్పతనం, దేశానికి మనం ఎలా ఉపయోగపడాలి అనే భావన విద్యార్థులలో ఎన్.సి.సి. ప్రేరేపిస్తుందని, జీవితం ఉత్తమంగా గడిపేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలు ఎన్.సి.సి. సంస్థ విద్యార్థులకు నేర్పిస్తుందని అన్నారు. విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం ఎఫర్ట్ పెట్టాలని అన్నారు. వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు మనకు సమాజంలో ఎవరూ కనబడరని, వైఫల్యాల నుంచి నేర్చుకున్న



పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని, యువత తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే గొప్ప ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి ఒక మంచి ఐఏఎస్ కావాలని తన లక్ష్యాన్ని 5వ అటెంప్ట్ లో సాధించానని, నాలుగు సార్లు వైఫల్యం చెందిన నిరుత్సాహ పడకుండా చేసిన తప్పులను సరి చేసుకుంటూ లక్ష్యం వైపు ప్రయాణం కొనసాగించడం వల్లే ఆల్ ఇండియా టాపర్ వన్ గా సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించానని అన్నారు. వైఫల్యంతో జీవితం ముగిసిపోదని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ మన నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకుంటూ పనిచేస్తే మంచి విజయం సాధిస్తామని అన్నారు. మనం ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని , తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఇతరులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అంతకుముందు విద్యార్థులు చేసిన సామాజిక ప్రదర్శనలు అందరిని ఆలోచనలు తట్టిలేపాయి. దేశభక్తి గీతాలతో చేసిన పలు రకాల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కమాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, పలు విద్యాసంస్థ నిర్వాహకులు రవిమారుతి, పార్వతీ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన చీరల పంపిణీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గత కేసీఆర్ ప్రభుత్వం అందించిన చీరలు, ఇప్పటి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరల మధ్య తేడాను ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. బతుకమ్మ చీరల పేరుతో లక్షలాదిమంది మహిళల కోసం కేటాయించిన నిధుల్లో కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు.పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని తెలిపారు. ఏ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేస్తుందో ఆలోచించి స్థానిక సంస్థల ఎన్నికలలో నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులను ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సొసైటీ అధ్యక్షులుసామినేని వెంకటయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి హాస్పిటల్ కి మౌలిక వసతులు కల్పించండి...

- హాస్పటల్లో ఏ గ్రేడ్‌గా అప్ గ్రేడ్ చెయ్యాలి: రజాక్

సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త :



సత్తుపల్లి సింగరేణి ఏరియా గా నూతనంగా ఏర్పాటు అవటంతో సత్తుపల్లి హాస్పిటల్ కు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ను ఆదివారంకలిసి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులలో కన్నాసత్తుపల్లి ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉన్నందున 1100 మంది ఉద్యోగులు, 2500 మంది కాంట్రాక్ట్ కార్మికు వారి కుటుంబ సభ్యులు ఓసి ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాలు వారికి సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్నందున సత్తుపల్లి ఏరియాలో ఉన్న హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని రజాక్ కోరారు. హాస్పిటల్ నందు మౌలికవసతులతో పాటు, ఎక్విప్మెంట్ మెడికల్ పరికరాలు, డాక్టర్లను మెడికల్ సిబ్బందిని త్వరతిగతిన ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సీఎంఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. వారు దీనికి స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందిని ఆయన అన్నారు.అలాగే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమే విధంగా చూస్తామని రజాక్ తెలియజేశారు.

# మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక....

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**



టీఎస్ యుటిఎఫ్ టీచర్ భవన్ కొత్తగూడెంలో సుజాతనగర్ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సి అమలు చేయాలని మరియు పెండింగ్ డిఎ లను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఐ ఎం ఎఫ్ ఏస్ ఆధార్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత సుజాతనగర్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది .అధ్యక్షులుగా జి రాజారావు, జనరల్ సెక్రెటరీగా ఎం రాందాస్, వైస్ ప్రెసిడెంట్స్లుగా జయబాయి,వీరభద్రమ్మ ట్రెజరర్ గా బి భాస్కరరావు , సెక్రటరీలుగా సుజాత ,కృష్ణకుమారి, నరసింహారావు ,పద్మ ,సబ్ కమిటీ మెంబర్ గా బి సీతారాం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు . ఈ మండల కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు, తావూరియా, బిక్కు, దాసు, ఈరు, శంకర్ పాల్గొన్నారు.

# జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

స్థానిక పట్టణ పద్మశాలి సంఘం భవన్ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఎన్నికలు ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టశంకరయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎలక్షన్ అబ్సర్వర్ గా ఐత కిషన్, సంజీవ్, రిటర్నింగ్ ఆఫీసర్ గా వి. మధుకర్, ఐటీడిఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులలో అధ్యక్షులుగా పి. వెంకటేశ్వర్లు,



ఉపాధ్యక్షులు :ఎండీ బాబ్జి, కార్యదర్శి :వి. వి. జి. కృష్ణ, ట్రెసరర్:కణితి నరేష్ లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో సైక్లింగ్ అసోసియేషన్ మరియు క్రీడాకారుల అభ్యున్నతికి తోడ్పాడుతామని హామీ ఇవ్వడం జరిగినది.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి...

## - హెడ్ ఆఫీస్ ఎదుట జాతీయ సంఘాల నిరసన...

**కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు ల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొని వ్యతిరేకించారు. అనంతరం ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ... కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది అని కేంద్ర ఈ పై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రవతేకరణకు వైపు తీసుకెళ్తుంది అని అన్నారు. కార్మికులు ను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుంది అని మోదీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని



రద్దు చేయాలని ముక్తకంఠంతో ఎఐటియుసి డిమాండ్ చేసింది. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే నిర్వదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని జాతీయ సంఘాలు హెంచరించాయి ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి సామల రాము,ఎర్రగని కృష్ణయ్య, ఐ ఎన్ టీ యు సి నాయకులు త్యాగరాజన్,ఆల్బర్ట్,ప్రీతభార, సి ఐ టి యు, మంద నర్సి ంహారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షపరుల పాదయాత్ర

## - ప్రారంభించిన డిఎస్పీ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

గా నది వలె ప్రవహిస్తున్న ముర్రేడు వాగు ఒడ్డున వ్నేచేసి కొలువై ఉన్నట్టి శ్రీ లక్ష్మీ ్మ గణపతి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వారలకు పూర్తిస్థాయిలో మహోన్నతమైన,మహత్తరమైన దివ్య ఆలయాల సన్ని ధానమును నిర్మించ తలపెట్టి 25 /1/2015న దైవజ్ఞులచే నిర్ణయింపబడిన సుహుమూర్తమునకు భూమి లోపల 18 అడుగుల లోతున మూడు ఆలయాలకు వేదమంత్రాలు, స్వామి శరణు ఘోషల మధ్యన శంకుస్థాపన నిర్వహించారు. నేటి వరకు మొదటి స్లాబును పూర్తి చేసినారు. స్వామివారి ఆలయాలు మొదటి నిర్మింపబడతాయి.

## - ఆలయ విశిష్టతలు...

ప్రస్తుత సన్నిధాన నిర్మాణ ప్రాంగణానికి ఉత్తర దిశ నుండి ముర్రేడు వాగు ప్రవహించుచు ఆలయ ప్రాంగణాన్ని తాగుతూ తూర్పునకు అభిముఖంగా సాగి పోవుచున్నది. అలాగే కాశీలోని గంగా నది ఉత్తరం వైపు నుండి ప్రవహిస్తూ విశ్వేశ్వర ఆలయాన్ని తాకుచూ తూర్పునకు అభిముఖంగా సాగి పోవుచున్నది. కాశీలోని విశ్వేశ్వర ఆలయమునకు ఉన్నటువంటి వాస్తు ప్రస్తుతం ఈ ఆలయానికి మాత్రమే సంతరించ బడి ఉన్నది. కావున ఈ నూతన సన్నిధానము కూడా అనతి కాలములోనే



దక్షి ణ కాశీ లాగున విరాజుల్లుతుంది అనడములో అతిశయోక్తి లేదని ఋత్వికుల ఉవాచా. ముందస్తు జాగరుకలతో తరతరాలు నిలిచిపోయే విధమైన మహత్తరమైన సన్నిధానాన్ని నిర్మాణం చేయుచున్నారు. ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవడం అన్నది సమస్త దానము లలో కెల్లా అత్యున్నతమైనది కావున ప్రతి హిందువు, ప్రతి భక్తుడు తమ శక్తి కొలది స్వామి వారి ఆలయల నిర్మాణమునకు విరాళాలను అందజేసి తరించ వలసినదిగా, తాము చెల్లించిన విరాళములకు తగు రసీదును తప్పనిసరిగా పొందవలసినదని విజ్ఞప్తి చేయుచున్నారు. కాగా సదరు సన్నిధాన నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలనే సంకల్పం తో జగన్నాధపురం పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కోరుతూ కొత్తగూడెం, ముర్రేడు వాగు వద్ద నున్న అయ్యప్ప సన్నిధానం నుండి అనేకమంది దీక్షాపరులు పాదయాత్ర గా పెద్దమ్మ తల్లి దేవాలయానికి బయలుదేరిన సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ రహమాన్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించినారు. ఈ పాదయాత్ర లో సుమారు 200 మందికి పైగా దీక్షాపరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నిలువు దోపిడిపై ఆరా...

## - వార్తా కథనంతో ఎస్ అండ్ పిసిలో కదలిక..

## - స్పందించి... అరా తీస్తున్న స్పెషల్ బ్రాంచ్ పోలీసులు

**కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:**



వార్త

20 Nov 2025 - Page 1

ఎస్ అండ్ పిసిలో.. నిలువు దోపిడీ!

ఒక్కో పోస్టుకు లక్షల్లో వసూలు
సరైన సమయంలో వేతనాలు చెల్లించక ఇబ్బందులు
పెడుతున్న కాంట్రాక్టర్
రాజకీయ పలుకుబడితో
సింగరేణిలో పెత్తనం వాటాలు
పంచుకుంటున్న అధికారులు

కొత్తగూడెం, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలు ప్రత్యేకంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల పేరుతో జరుగుతున్న నిలువు దోపిడిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ "వార్త దినపత్రిక.. ఎస్ అండ్ పి సి లో నిలువు దోపిడి" అని శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు స్పందించారు. ఇప్పటికే ఈ విషయంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మొత్తం తొమ్మిది పోస్టుల్లో రెండు పోస్టులు కాంట్రాక్టర్కు.. మిగిలిన ఏడు పోస్టులు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న వారిని ఎక్కువ మొత్తంలో ఎవరైతే చెల్లించుకుంటారో వారికి కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అయితే ఏ ఒక్క పోస్టు కూడా కాంట్రాక్టర్ ఇవ్వకుండా ఆ తొమ్మిది పోస్టులను కూడా అధికారులే తమకు నచ్చిన వారిని ఇచ్చుకునేలా చూస్తున్నారంటూ... ప్రస్తుతం ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వార్తా పత్రికలో వచ్చిన కథనంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు స్పందించారు. అసలు పోస్టుల వ్యవహారం ఏంటి.. ఏ మేరకు డిమాండ్ చేస్తున్నారు... ఇప్పటివరకు ఎంతమంది డబ్బులు చెల్లించి జాయిన్ అవుతున్నారు.. నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు జరుగుతున్నాయా.. ఇందులో ఎవరెవరి హస్తముంది... అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు అవగతం అవుతోంది. నిజాన్ని నిర్భయంగా బయటపెట్టి మధ్య తరగతి నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులను కథనం గ్రూపులో ప్రచురించిన ఖివార్తఖి దినపత్రికకు జిల్లా ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. సింగరేణి లో జరుగుతున్న ఈ సంఘటనపై ఓ జాతీయ కార్మిక సంఘము నాయకుడు ధర్నా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఆదర్శ పొరుగు, ఆదర్శ సమాజం

## - జమాతే ఇస్లామి హింద్ సభ్యులు బాసిత్

**రుద్రంపూర్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్. పది రోజుల ఉద్యమం మన చుట్టూ ఉన్న వారితో మంచితనం తో వ్యవహరించాలని, అదే నిజమయిన దైవ భక్తి అని చాటి చెబుతూ, సాటి మానవులతో సద్భావన తో మెలిగేలా చేయడమే ఉద్యమం లక్ష ్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రంపూర్, రామవరం అద్యక్షుడు అబ్దుల్ మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, మదార్ తెలిపారు. మానవులందరి సృష్టి కర్త ఒక్కడే అని, మానవులంతా ఆయన దాసులని, వారికి ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా చూడాలి అని ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేస్తూ, సమాజం లో మానవుల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండేలా ప్రేరేపించడం, కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలు పర్వదినాలను మరోకరు గౌరవించుకుంటూ, పరస్పరం సహాయసహకారాలు అందించే లా కృషి చేయడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు వివిధ పత్రికల బాధ్యులు పాలుగోన్నారు.

# సత్తుపల్లిలో గ్రామ సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు...

**- ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల అప్రమత్తం..**
**- అభ్యర్థులు వేటలో రాజకీయ పార్టీలు..**



**సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త :**

ప్రభుత్వం రాష్ట్రంలో ముందుగా గ్రామపంచాయతీ లకు ఎన్నికల ను నిర్వహించాలని తలపెట్టడంతో సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలకు సర్పంచుల రిజర్వేషన్లు వార్డుల రిజర్వేషన్లను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదివారం విడుదల చేశారు. వాస్తవంగా ఈ ఎన్నిక లు అక్టోబర్ నెలలో ముందుగా ఎంపిటీసీ జడ్పిటిసిలు, రెండు విడతల్లో , అనంతరం మూడు దశల్లో సర్పంచులు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఉన్నప్పటికీ బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ 9 జీవోను విడుదల చేయటంతో దీనిపై హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కు హైకోర్టు వాదోపవాదుల అనంతరం ఎన్నికలు తాత్కాలికంగా వాయిదాలని హైకోర్టు తీర్పు ఇవ్వటంతో తాత్కాలికంగా ఎన్నికలు నిలిచిపోయాయి. ప్రభుత్వ పరంగా బీసీలకు 42 శాతం జీవో 9 ప్రకారం గా అమలకు నోచుకోకపోవడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకి వెళ్ళటంతో రాష్ట్రంలో అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పై అప్రమత్తమయ్యారు. పది పదిహేను రోజులలో సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూలు విడుదల కానున్నట్లు తెలిసింది.

**- మండలంలో ఖరారైన సర్పంచుల రిజర్వేషన్లు...**

సత్తుపల్లి మండలంలో 21 గ్రామ పంచాయతీలు, వార్డులకు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ విడుదల చేశారు. వీటిలో కిష్టారం, కిష్టాపురం , తుంబూరు, బేతుపల్లి, చెరుకుపల్లి ఈ ఐదు పంచాయతీలు జనరల్ కేటగిరీ కింద, రామానగరం ,రామ గోవిందాపురం ,బుగ్గపాడు, రేజర్ల, గ్రామపంచాయతీలను జనరల్ మహిళకు కేటాయించారు, కాకర్లపల్లి పంచాయితీ బీసీ జనరల్, గంగారం పంచాయతీ బీసీ మహిళకు కేటాయించారు. పాకల గూడెం, సిద్ధారం, రుద్రాక్ష పెల్లి, రేగళ్లపాడు, గ్రామపంచాయతీలను ఎస్టీ జనరల్ కు కేటాయించారు. గౌరి గూడెం,యాతాలకుంట, పంచాయతీలను ఎస్టీ మహిళకు కేటాయించారు. కొత్తూరు , తాళ్లమాడ గ్రామపంచాయతీలను ఎస్సీ జనరల్ కు కేటాయించగా, నారాయణపురం, సదాశివుని పాలెం, గ్రామపంచాయతీలను ఎస్సీ మహిళకు రిజర్వ్ చేయటం జరిగింది.

**- అభ్యర్థుల వేటలో పార్టీలు...**

స్థానిక సంస్థలకు ఎన్నికలు ఈసారి వాయిదా పడకుండా నిర్వహించడానికి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవడంతో సర్పంచుల అభ్యర్థుల కోసం ప్రధాన రాజకీయపార్టీ లైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ,తెలుగుదేశం ,సిపిఐ, సిపిఎం, పార్టీలు గ్రామాల్లో బలమైన అభ్యర్థుల కోసం వేటలో నిమగ్నమై ఉన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆయా గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులను ఒక్కో పంచాయతీకి ఇద్దరూ చొప్పున జాబితా రెడీ చేసి అధిష్టాన వర్గానికి పంపినట్లు ఆయా పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే టిఆర్ఎస్ పార్టీ సైతం అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలంగా ఢీకొట్టటానికి గ్రామాల్లో ఆర్థికంగా ,అంగ బలం ఉన్నవారిని ఎంపిక చేసే పనిలో నిమగ్రిమయ్యారు. బిజెపి పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకోకుండా సొంతంగా అన్ని పంచాయతీల్లో అభ్యర్థులను పోటీల్లో దింపుతామని సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం ,పార్టీలు సైతం పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలవారు పేర్కొంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆర్థికంగా, అంగ బలం, ఉన్నవారు తప్ప సామాన్యులు మాత్రం పోటీకి దిగే పరిస్థితి లేనట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునికరిస్తాం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:**



కళలను ప్రోత్స హించాలని అందుకు ఖమ్మం భక్తరాం దాస్ కళాక్షేత్రాన్ని ఆధునికరించి సౌకర్యాలు కల్పిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి జరిగిన నెల నెల వెన్నెల 100 మాసం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు తొలుత కలెక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతరించిపోతున్న నాటక రంగాన్ని ప్రోత్స హించాలని ఆయన సూచించారు యువకులు మొబైల్ ఫోన్ లోకి అతుక్కుని ఇంస్టాగ్రామ్ రీల్స్ వాటికి బానిసగా మారుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .పది సంవత్స రాలుగా నాటకాలను నిరంతరం నడిపిస్తూ నెల నెల వెన్నెల కార్యక్రమాన్ని నిర్వాహకులను ఆయన అభినందించారు ఆయన అభినందించారు.నెల నెల వెన్నెల పేరు బాగుందని ప్రశంసించారు.నెల నెల వెన్నెల కార్యక్రమాన్ని శతాబ్ద కార్యక్రమం గా నడిపించాలని నిర్వాహకులను ఆయన కోరారు . కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాలను డివిఎస్ నారాయణ బి రెల్లి సత్యం కు కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో నెల వెన్నెల టైటిల్ సాంగ్ రచయిత కంచర్ల శ్రీనివాస్ పెట్రోలియం రాష్ట్ర నాయకులు మోతుకూరు గోపాలరావు కార్పొరేటర్ కమర్తో మురళి నాగబత్తిని భాస్కరరావు ఈశ్వర ప్రగడ రంగనాథ్ యాంకర్ జి రవీందర్రావు వెంకట్రావు తదితరులను మెమొంటోతో సత్కరించారుఈ కార్యక్రమానికి కళాపరిషత్



అధ్యక్షులు నాగ బత్తిని రవి అధ్యక్షత వహించగా సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు వేల్పుల విజేత కార్పొరేటర్ కమర్థపు మురళి నామ లక్ష్మీ ్మనారాయణ వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

**- ఆలోచింపజేసిన చీకటి పువ్వు నాటిక**

భక్తురాందాస్ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన కరీంనగర్ చైతన్య కళాభారతి సమర్పించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది .కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఈ నాటికకు రమేష్ మంచాల దర్శకత్వం వహించారు. తమ పాత్రలకు జీవం పోశారు. నాటికకు ముందుగా ప్రదర్శించిన చిన్నారులు సుబ్రజా దేవి, పారదవీ ఆకట్టుకుంది. వెంకన్న బృందం ఆలపించిన జయహో జయహే తెలంగాణ గీతం అలరించింది.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఖమ్మం అర్బన్, నవంబర్ 23ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పుటానితండ గ్రామపంచాయతీలో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వరరావు, గుగలోతు కుమార్, చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు, చెక్కులలో పుటాని తండా గ్రామానికి చెందిన అజ్మీర బుజ్జి, బానోత్ కిషన్ మంగ్య తండా గ్రామపంచాయతీకి చెందిన గుగలోతు సిరి, బానోతు రవి, 5మందికి మొత్తం ఒక లక్ష 6, వేల 5 వందలరూపాయలు చెక్కులను లబ్ధిదారులకు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, గుగులోతు హరి, గ్రామ నాయకులు మాంగి, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ**

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**



క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం టేకులపల్లి లో ఎమ్మెస్సార్ స్నేహపూర్వక క్రికెట్ పోటీలు నిర్వహించారు క్రికెట్ పోటీల ప్రారంభం సందర్భంగా ముఖ్యఅతిథిగా బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు హాజరై న్యాయవాద క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మొత్తం నాలుగు జట్లుగా ఏర్పడగా రాకేష్ జట్టుపై చార్లెస్ విజయం జట్టు విజయం సాధించింది. అనంతరం జరిగిన మ్యాచ్లో కొప్పుల కృష్ణ జట్టుపై రావుల వెంకట జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా మిరియాల సైదేశ్వరరావు ఎంపిక చేసినట్టు న్యాయవాద క్రికెట్ జట్టు ఆర్గనైజర్ శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏడు నూతల శ్రీనివాసరావు,సత్య ప్రసాద్, వెంకటేశ్వర్ గుప్తా, ఆనం చిన్ని వెంకటేశ్వరరావు, తన్నీరు పాపయ్య, మీసాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గద్దల దిలీప్, బిల్లా శ్రీనివాసరావు, పాగోలు కిషోర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కవి రమేష్‌కు హరిదా కవితా పురస్కారం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:**



ఖమ్మంకు చెందిన కవి,రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయులు కటుకోర్భ్వల రమేష్ ప్రతిష్టాత్మకమైన సరస్వతి రాజ్ హరిదా అంతర్జాతీయ ఉత్తమ తెలంగాణ కవిత పురస్కారం 2025 కు ఎంపికయ్యారు.ఈ మేరకు హరిదా రచయితల సంఘం బాధ్యులు ఘనపురం దేవేందర్,సంతోష్ కుమార్ లనుంచి సమాచారం అందుకున్నారు.రమేష్ తెలంగాణ మాండలిక భాషలో రాసిన "ఉగ్గబట్టలేక "అనే కవితకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు.డిసెంబర్ 4 న జరిగే అంతర్జాతీయ సాహిత్య సభలో పురస్కారం అందుకొనున్నట్లు తెలిపారు.కవి రమేష్ కు పురస్కారం లభించటం పట్ల తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ,ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# రేపు జూనియర్ వాలీబాల్ సెలక్షన్స్

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల జూనియర్ బాల బాలికల వాలీబాల్ జట్లను మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఎంపిక చేయనున్నారు. బాల బాలికల వయసు 01.01.2008 తర్వాత జన్మించినవారు అర్హులు. ఈ ఎంపికలకు తగిన సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్స్, ఆరు ఫోటోలతో హాజరు కావలసిందిగా ఆర్గనైజర్లు తెలియజేశారు. క్రీడాకారులు ఉదయం 9:30 గంటలకు ప్రకాశం స్టేడియం వాలీబాల్ కోర్టు నందు హాజరు కావాల్సిందిగా ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లు కే.వీరేష్, సిహెచ్ కాంతారావులకు రిపోర్ట్ చేయవలసిందిగా కోరనైనదని, 9490331629, 9908165033 సంప్రదించాలని తెలిపారు.

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 23:



మహిళ సాధికారితే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల అందజేయాలనే నేపథ్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారుకార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ప్రజా సంక్షేమనికి,అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమలను గుర్తు చేశారు.సంక్షేమ



పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకంలో మహిళల పేరుమీద ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు,500 రూపాయలకి సబ్సిడీ గ్యాస్ సిలిండర్,మహిళా సంఘాలకు తక్కువ వడ్డికి రుణాలు ఇస్తూ ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.చీరల పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ,పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తాతారావు,తహసీల్దార్ జి గోపాల కృష్ణ,ఎంపీఓ కే వెంకటేశ్వరరావు,ఐకేపీ ఏపీఎం ఊటుకూరు విజయలక్ష్మి,మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు సావిత్రి, హౌజింగ్ ఏ ఈ వినీత, పినపాక మెడికల్ ఆఫీసర్ దుర్గా భవాని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి,పేరం వెంకటేశ్వరరావు,దాట్ల రాజేష్,కొర్స




# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎమ్మార్వో



కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అర్హులైనటువంటి ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల అందజేయాలని నిర్ణయించిన సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తు చేస్తూ మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే విధంగా అమలవుతున్నటువంటి పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల పేరుమీద ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం,ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంటు ఫ్రీ,500 కి గ్యాస్ సిలిండర్,మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ,పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ,మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ప్రభుత్వాలపై తిరగబడాలి

**- అప్రజాస్వామికంగా మోడీ ప్రభుత్వ చర్యలు**

**- కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి**

**- సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 23:



కేంద్రంలో మోడీ ప్రభుత్వ చర్యలు అప్రజాస్వామికమని, ఎంతో ప్రమాద కరమమైన లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ముఖ్యంగా కేంద్రంలో రాక్షస ప్రభుత్వం ఉందని, పెట్టాబడిదారులకు ఊడిగం చేస్తుందని, దోపిడి ప్రభుత్వాలపై తిరగబడాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులోని కిన్నెర కల్యాణ మండపం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీఐటీయూ 4 వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తుందని, దాని కారణంగా దేశం ఆర్థిక సంక్షోభంలో పడిందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ముఖ్యంగా కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వారి హక్కులను హరించేందుకు కార్మికులను బానిసత్వంలోకి నెట్టే లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను తుంగలో తొక్కి తెచ్చిన లేబర్ కోడ్ ల ను అమలు ఆపాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు రూ.26 వేల వేతనం చెల్లించాలన్నారు. సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. కొత్త కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు




ఇవ్వాలన్నారు ఎన్నో పోరాటాలు చేసిన ప్రభుత్వాలకు చలనం లేదని, హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన లేదు అన్నింటిని బొందపెడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తిరగబడాలన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవలసి ఉందని సరైన దిశలో కార్మిక ఉద్యమ బాట నడవాలని ఆయన అన్నారు. దోపిడి వ్యవస్థకు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. తొలుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు 4 వ మహాసభలు (కిన్నెర కళ్యాణమండపం)కూకట్ల శంకర్ నగర్ లోని ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో కొలగాని కే బ్రహ్మాచారి అధ్యక్షతన ప్రారంభం కాగా ముందుగా సిఐటియు సీనియర్ నాయకులు ఎంవి అప్పారావు జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు కూకట్ల శంకర్, ఎర్ర శ్రీకాంత్ లకు ఎం సాయి బాబు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాసభకు హాజరైన ప్రతినిధులు అమరవీరుల స్తూపం వద్ద జోహార్లు అర్పిస్తూ గీతాలాపన చేస్తుండగా అమరవీరులకు పూలతో విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మి సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ జే రమేష్, కే బ్రహ్మాచారి ,ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు,రుద్ర నాగరాజు,చిట్టిబాబు సిఐటియు జిల్లా నాయకులు జి పద్మ, ఎం వి అప్పారావు, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాసరావు, ఈసం వెంకటమ్మ, ఎస్ఏ నబి, దొడ్డ రవికుమార్, కే సత్య, బి వెంకట రాజు, నర్సారెడ్డి సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి ఆహ్వాన సంఘం కోశాధికారి సత్రపల్లి సాంబశివరావు సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, హెవీ వాటర్ ప్లాంట్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి పోతురాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రణభేరికి తరలిన మాలమహానాడు నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:** హైదరాబాదులో నిర్వహించే రణభేరి సభకు ఆదివారం మణుగూరు మాల మహానాడు నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ వలన ఉద్యోగాల విషయంలో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ వర్గీకరణ కారణంగా మెరిట్ లేకున్నా ఇతరులకు ఉద్యోగాలు వస్తున్నాయని, చదువుకున్న విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా

# పెద్దమ్మ యాదిలో.. అనసూర్యమ్మ...

**- ఉమ్మడి కుటుంబానికి ఆదర్శప్రాయురాలు**

పినపాక ప్రభాతవార్త:

నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవలసిన ఓ పేదింటి పెద్ద కోడలు అనసూయమ్మ కథ ఇది. ఆప్యాయత అనురాగాలకు ఆదర్శంగా నిలిచిన యగమాటి అనసూర్యమ్మ కొద్ది కాలంగా అనారోగ్యంగా ఉంటూ ఆదివారం మధ్యాహ్నం మరణించారు.

అది 1955 వ సంవత్సరం.కరువు కాటకాలకి పుట్టినిల్లు అయిన నల్లగొండ జిల్లా నుంచి పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి మెట్టినింట పెద్ద కోడలుగా అడుగుపెట్టిన రోజులు.అప్పటికి ఆమెకు నిండా 16 ఏళ్ల లేవు.అత్త మామ,తన భర్త తో పాటు, భర్త తోడపుట్టిన ముగ్గురు సోదరులు, ఒక సోదరితో ఉమ్మడి కుటుంబంలో తను ఒక భాగం అయ్యింది. మెట్టినింట అడుగుపెట్టిన నాటినుండి ఆ ఉమ్మడి కుటుంబంలో అన్ని తానై ముందుండి మరుదులు,మరదలికి పెళ్లిళ్ల మొదలు అన్ని కార్యక్రమాలలో పెద్ద కోడలుగా ముందుండి నడిపిస్తూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకుంది అనసూయ.ఆ ఉమ్మడి కుటుంబంలో అనసూర్యమ్మ చేయి కలపనిదే ఏ



కార్యక్రమం కూడా మొదలుపెట్టేవారు కాదంటే అప్పటి ఉమ్మడి కుటుంబంలో అనసూయకి ఆ కుటుంబ సభ్యులు ఇచ్చే గౌరవమర్యాదలకు ప్రత్యేక స్థానం ఉండేది. తన తోటి కోడళ్లను తన సొంత చెల్లెలుగా భావిస్తూ, వారి పిల్లలను సైతం తన పిల్లలకంటే ఎక్కువగా ప్రేమిస్తూ తన ఆత్మీయతను చాటుకునేది. కాలక్రమంలో ఆ కుటుంబ సభ్యులు వేరుపడినా నేటికీ అనసూయ ఆప్యాయత వారి గుండెల్లో పదిలమే.ఆ కాలంలో నాగళ్ళ సేద్యంతోనే పంట పురుడు పోసుకునేది. ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెలక చేనుకి తల మీద పట్టెడన్నం మొసుకుని,బురదలో నడిచిన రోజులు అనేకం అని అనసూయ తన ముని మనవలు,మనవరాన్లతో చెప్పేది.ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యుల సంఖ్య 70 మందికి పైగా ఉంది.ఈ క్రమంలో అనసూర్యమ్మ మరణం వారిని శోకసముద్రంలో ముంచింది.

**- అనుబంధాలకు, కుటుంబ బంధాలకు యువత విలువ ఇవ్వాలి**

ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా బిజీ బిజీ జీవితం గడుపుతున్నారు.ఆర్టిఫిషియల్ అనుబంధాలే తమ లైఫ్ స్టేటస్ గా నేటి యువత పోకడ ఉంది. చరవాణి చేతిలో లేనిదే క్షణమొక యుగంలా భావించే యువత, బరువు బాధ్యతలు లేని బంధాలు కోరుకుంటున్న మర మనుషులు బంధాలకు అనుబంధాలకు పెద్దపీట వేయాలి.

# ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

**ఇల్లందు, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఇల్లందు మండల మహిళా స్వయంసహాయక సంఘాల సభ్యులకు ఇందిరా మహిళ శక్తి చీరలను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం మహిళాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటి రూపాయల ఆర్థిక వనరులు కలిగిన వారిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్షి ్మ, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా మహిళలకు బహుళ ప్రయోజనం చేకూరుతుందన్నారు. మహిళలను ప్రోత్సహించే లక్ష ్యంతో ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తున్నదని



తెలిపారు. అనంతరం ఇల్లందు మండల అభివృద్ధి కార్యక్రమాలలో విశేష కృషి చేసి రాష్ట్రపతి పురస్కారం పొందిన జిల్లా అభివృద్ధి అధికారి విద్యా చందనను ఎమ్మెల్యే కనకయ్య శాలువాతో సన్మానించారు.

## 72 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఇల్లందు, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఇల్లందు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సిఎంఆర్ఎఫ్ చెక్కులను 72 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో అర్థికసాయం అందజేశారు. మొత్తం రూ. 22.49 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ రెండు సంవత్సరాల ప్రజా ప్రభుత్వ కాలంలో ఇల్లందు నియోజకవర్గంలో మొత్తం రూ. 8 కోట్ల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పూర్వ వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రారంభించిన పేదల వైద్యా సాయం కార్యక్రమం భాగంగా ఈ చెక్కుల పంపిణీ జరిగింది. గతంలో రేషన్ కార్డుల సమస్యను పరిష్కరించి ప్రస్తుతం ప్రతి పేదరిక కుటుంబానికి రేషన్ కార్డులు అందించడం రాష్ట్ర ప్రభుత్వ విజయం అయినట్టు ఎమ్మెల్యే



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియెల్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పలువురు సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్లపల్లి అనసూయ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంజా వసంతరావు, మాజీ సర్పంచ్లు, పలు రాజకీయ నేతలు పాల్గొన్నారు.

## రేగాను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఇల్లందు, నవంబర్ 23, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును ఆదివారం పాల్వంచ పట్టణంలోని బిఆర్ఎస్ నేత మంతపురి రాజు గౌడ్ నివాసంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబిజికేఎస్ సెంట్రల్ నాయకులు రంగనాథ్, నాయకులు అబ్దుల్ నభి, శ్రీకాంత్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇల్లందు పట్టణ అధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ జబ్బార్ కు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం శ్రేణులు




నిరంతరం కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

## అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు

**- భిక్ష వడ్డించి మాలధారుల సేవ**

ఇల్లందు, నవంబర్ 23, ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్షేత్రం చైర్మన్ గందె సదానందం ఆహ్వానం



మేరకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు అయ్యప్ప స్వామివారికి పూజలు నిర్వహించి, మాలధారులకు భిక్ష వడ్డించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ స్వామి కుమారుడి జన్మదినం సందర్భంగా మాలధారులకు అన్నదానం నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆర్యవైశ్య మహాసభ ఇల్లందు మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగన్న, టౌన్ కాంగ్రెస్ నాయకులు చిల్లా శ్రీనివాస్, ఆలయ అధికారి సూర్య ప్రకాశ్, ఆలయ డైరెక్టర్లు కండె రమేష్, పల్లెళ్ళ చంద్రశేఖర్, పద్మవతి, విజయ పాల్గొన్నారు

## హజరత్ ముహద్దిసే కబీర్ రాక ఆనంద దాయకం...

**- డాక్టర్ నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త: రామవరం మదీనా మస్జిద్ ప్రాంగణంలో జామియా ఆలా హజరత్ లిల్ బనాత్ మదర్సా శంకుస్థాపన, భారత జాతీయ అహలే సున్నత్ వల్ జమాత్ ధర్మ గురువు అయినటువంటి ముహద్దిసే కబీర్ హజరత్ అల్లామా జియావుల్ ముస్తఫా ఖాద్రి ముఖ్య అతిథిగా రావడం ఆనంద దాయకం అని డాక్టర్ నయీమ్ ఖురేషి అన్నారు. డిసెంబర్ 9వ తేదీ నాడు మొట్టమొదటి సారిగా మన రామవరం నకు రాబోతున్న సందర్భంగా మహమ్మద్ అంకుష్ ఖాద్రి రజ్వీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పాల్గొని గోడ పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 95 సం,,రాలు వయస్సు నిండిన హజరత్ ముహద్దిసే కబీర్ లాంటి సూఫీ గురువులు అడుగు పెట్టడం ఉమ్మడి జిల్లా చరిత్ర లో ప్రప్రథమం అని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన జిల్లా ముస్లిం సోదరులకు ,వివిధ మస్జిద్ కమిటీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మదీనా మస్జిద్ రామవరం అహలె సున్నత్ వల్ జమాత్ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, అక్బర్ యాకుబ్ పాషా, బాబుజాని, యాకుబ్, జమాల్, ఫైజుద్దీన్, షమియుద్దీన్, యూత్ నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన నిట్ట సుదర్శన్

ఇల్లందు, నవంబర్ 23, ప్రభాతవార్త:



ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు స్థితిగతులు తదితర అంశాలను నిట్ట సుదర్శన్ ఎమ్మెల్సీ మల్లన్న దృష్టికి తీసుకువచ్చారు. ఇల్లందులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కూడా వివరంగా అడిగితెలుసుకున్నారు. ఎమ్మెల్సీ మల్లన్న ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధికి సంబంధించి అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అభ్యర్థనలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు లేబర్ కోడ్స్‌లపై అవగాహన సదస్సు

ఇల్లందు అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో లోని జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం ఆదివారం జి.యం కార్యాలయములో కాంట్రాక్ట్ లేబర్ కోడ్స్ గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా యాక్టింగ్ జి.యం గోవిందా రావు యస్.ఓ.టు జి.యం డి.రామస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను సరళీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న 40కు పైగా లేబర్ లాస్‌ను సమగ్రీకరించి నాలుగు ప్రధాన లేబర్ కోడ్స్‌గా ప్రకటించింది. ఈ నూతన కోడ్స్ అమల్లోకి రావడం ద్వారా కార్మికుల హక్కులు, భద్రత, వేతన వ్యవస్థ పారదర్శకత మరింత బలోపేతం కానున్నాయి. సింగరేణి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు కూడా ఈ మార్పులు వర్తించనున్నాయి అని అన్నారు. ఈ నాలుగు కోడ్స్ వేతన కోడ్ పారిశ్రామిక సంబంధాల కోడ్ సామాజిక భద్రతా కోడ్ఓ ఎస్ ఏ హెచ్ కోడ్ వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితులుసింగరేణి ఉద్యోగులకు ప్రయోజనాలు ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి రావడం ద్వారా సింగరేణి ఉద్యోగులు వేతనాలు, సేఫ్టీ, సోషల్ సెక్యూరిటీ, యూనియన్ హక్కుల రంగాల్లో మరింత పారదర్శకమైన, సులభతరమైన, బలమైన వ్యవస్థను పొందనున్నారు అని అన్నారు. కార్యక్రమంలో ఏరియా డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, కే ఓ సి సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎ.జి శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు మరియు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయంలో ఆయనదే హవా !

దమ్మపేట రూరల్, నవంబర్ 23 (ప్రభాత వార్త) :

తాహసిల్దార్ కార్యాలయంలో ఒక అనధికార వ్యక్తి పెత్తనమంతా చాలా ఇస్తుండడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల పరిధిలోని ఒక గ్రామంలో వీఆర్ఏ అనారోగ్యం పాలవడంతో అతని స్థానంలో అతని కుమారుడు తాత్కాలికంగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. రెవెన్యూ వ్యవహారాలలో అన్ని తానై వ్యవహరిస్తున్నాడు. పేరుకు పెత్తనం ఇస్తే తలంతా కొరికిన చందంగా క్రమేణ అతను తాహసిల్దార్ కార్యాలయంలోనూ చక్రం తిప్పుతున్నాడు. దమ్మపేటలో తాహసిల్దార్ బదిలీపై వెళ్లడంతో డిప్యూటీ తాహసిల్దార్ వాణి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల కార్యాలయంలో అన్ని పనులు తాను చక్కబెడతానని ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి లంచం వసూలు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. దమ్మపేట తహసిల్దార్ కార్యాలయంలో గతంలో సర్వేయర్ లంచం తీసుకుంటూ పట్టుబడి జైలు పాలయ్యాడు. దీనితో తహసిల్దార్ కార్యాలయం లోని సిబ్బంది అంతా అనాధికార వ్యక్తి ద్వారా లంచాలు తీసుకుంటున్నట్లు పతాక స్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై కొందరు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు



ఫిర్యాదు చేసినట్టు తెలుస్తుంది. సందట్లో సడేమియా లాగా తహసిల్దార్ కార్యాలయంలో చక్రం తిప్పుతూ అందిన కాడకు దోచుకుంటున్నాడని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆనాధికార వ్యక్తికి అంతట ప్రాముఖ్యత ఏమిటని మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయమై డిప్యూటీ తాహసిల్దార్ వాణి ని ఫోన్ ద్వారా వివరణ కోవడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

## సరిహద్దులు లేని అక్రమ మట్టి దందా

దమ్మపేట రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో అక్రమ మట్టి దందా రోజురోజుకు చెలరేగుతుంది. అక్రమ దందాను ఆపేదెవరు, ఆగేదెలా ? మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామ శివారులో సీతారామ ప్రాజెక్ట్ కాలువ నుండి అనుమతులు లేకుండా మట్టిని జెసిబి 10 టిప్పర్లతో అర్ధరాత్రి సమయంలో పామాయిల్ ఫ్యాక్టరీ పేరుతో మందలపల్లి నుండి అశ్వారావుపేట వరకు నర్సరీలకు తరలిస్తున్నారు. మట్టి మాఫియా సెలవు దినాలను ఎన్నుకొని అడ్డు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వేస్తున్నారు. అక్రమ మట్టి దందాకు అలవాటు పడిన కొందరు అసైన్డ్ భూముల్లోనూ, మైనింగ్ శాఖ అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా మట్టిని తీసుకెళుతున్నారు. ఇంత బహిరంగంగా మట్టి మాఫియా రెచ్చిపోతున్న అధికారులు



పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. ఫిర్యాదులు అందితే రెండు మూడు వాహనాలను పట్టుకొని ఫైన్ వేసి వదిలేస్తున్నారు. ఇదే అదునుగా మట్టి మాఫియా చెరువుల్లోనూ, అసైన్ భూముల్లోనూ మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. మట్టితోలే టిప్పర్లు, ట్రాక్టర్లు వేగానికి అంతే లేదు. అనుకోని పరిస్థితులలో వాహనాల వేగానికి ఏదైనా ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది. మామూలు రోజుల్లో అరాకొరగా సాగే మట్టి మాఫీ ఆగడాలు సెలవు దినాల్లో మాత్రం రెచ్చిపోతున్నారు. వీరు శని, ఆదివారాలనే టార్గెట్ గా చేసుకుని మట్టి రవాణాను చేస్తూ



అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత బహిరంగంగా టిప్పర్లతో మట్టితోలకాలు రవాణా జరుగుతుంటే ప్రజలు నివ్వరా పోయి చూస్తున్నారు. మట్టి టిప్పర్లు గ్రామంలో నుంచి అతివేగంగా నడుపుతుంటే ప్రమాదాలు జరుగుతాయని, దీనికి బాధ్యత ఎవరిదని పెద్ద గొల్లగూడెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మట్టి మాఫీ ఆగడాలను అధికారులు అరికట్టాలని, మట్టి మాఫియా పై ప్రత్యేకంగా ఉన్నత అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పల్లెల్లో..మళ్లీ రాజకీయ సందడి.

**స్థానిక ఎన్నికలకు సర్కార్ సన్నాహాలు.**

ఏన్కూరూ, నవంబర్ 23, (ప్రభాతవార్త)

..త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పల్లెలలో రాజకీయ సందడి మొదలైంది.ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని..హైకోర్టు..సుప్రీం కోర్టు తప్పుపట్టిన సంగతి తెలిసిందే. సోమవారం జరిగినమం త్రివర్గ సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తొలుత గ్రామ పంచాయతీ.. ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయిం చింది.

మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా..పాత విధానములోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రి జర్వేషన్ల అంశంపై కోర్టు తీర్పులు కొలిక్కి వచ్చాకే ఎంపీటీసీ..జెడ్పీటీసీ.. ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు మొ త్తం రిజర్వేషన్లు 50శాతాన్ని మించకుండా..పాత విధానంలోనే మళ్లీ గ్రామపంచాయ తీ ఎన్నికలకు వెళ్లాల్సి రావడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత ఇరకాటంగానే మారింది. న్యాయ స్థానాలలో వ్య తిరేకంగా తీర్పులు రావడంతో పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల ని పార్టీ యోచిస్తుంది.గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందుగా ప్రభుత్వం తాము చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ఏ ర్పాటు చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న నే పథ్యంలో డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రజాపాలన సంబరాలు నిర్వహించేందుకు సిద్ధ మ వుతుంది. డి సెంబర్ మొదటి వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వ ము వ్యూహరచన చేస్తున్నట్లు భావిస్తున్నారు.సర్పంచ్ ఎన్నికలపై 42 శాతం బిసి రి జర్వేషన్లు పార్టీ తరఫున అమలు చేయాలనే నిర్ణయం పార్టీలో మరింత ఆసక్తి రే కెత్తిస్తుంది. మండల పరిధిలోని మొత్తం 25 గ్రామ పంచాయతీలలో ఇప్ప టికే రాజకీయ చర్చలతో నువ్వా..నేనా అంటూ అన్ని పార్టీల నాయకులు పోటీకి ప లువురు ఆ శావాహులు తెరపైకి వస్తున్నారు.

గ్రామాలలో సర్పంచ్ పదవుల కోసం భారీ పోటీగా కనిపిస్తుంది.ఆశా వాహులు మళ్లీ ఇంటింటికి తిరుగుతూ తమ అదృ ష్టాన్ని పరీక్షి ంచించేదుకు సిద్ధ మవుతుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మండలంలోని ప్రతి గ్రామంలో కనిపిస్తుంది. .షెడ్యూలు విడుదల లోపు రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి ప్రచారం చేయాలని పార్టీ స్థానిక నేతలకు ఆదేశాలు జారీ చేసింది. అధికార యంత్రాంగం సన్నద్ధం..స్థానిక ఎన్నికలకలపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రావడంతో జిల్లా అధికార యంత్రాంగం కూడా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతుంది. ఇటీవలే స్థానిక సంస్థ ల ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాటు చేసిన విషయం



తెలిసిందే. ఎంపీటీసీ..జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల ప్ర క్రియ మొదలై ఆ తర్వాత న్యాయ స్థానాల ఆదేశాలతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే.

అయితే ఇప్పుడు ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను ముందు నిర్వహించాలని నిర్ణయించడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికా రులు చేస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు ప్రకటించిన నిర్వహించేందుకు వీలు గా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు అధికారం తెలిపారు.బ్యాలెట్ బాక్సు లు సిద్ధంగా ఉన్నాయి.

.బ్యాలెట్ పత్రాలకు సంబంధించి సర్పంచులకు గులాబీ రం గు..వార్డు సభ్యులకు తెలుగు రంగులో ముద్రించనున్నారు. గ్రామ పంచాయతీలో పాలన అస్తవ్యస్తం..స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించపోవడంతో కేంద్రం నుంచి రావాల్సి నిధులు ని లిచి పోవడంతో గ్రామీణ ప్రాంతాలలో పాలన అస్తవ్యస్తంగా మారింది.2024 ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రామపంచాయతీ పాలక వర్గాల పాలన ముగియగా..అదే ఏడాదిజులై నెలలో మండల పరిషత్తులు.. జడ్పీ పాలకవర్గం గడువు సైతం ముగిసిన విషయం తెలిసిందే.స్థానిక సంస్థల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల ను నియమించి పాలన కొనసాగిస్తుంది.అప్పటినుంచి..ఇప్పటి వరకు గ్రామ పంచా యతీలో జడ్పీ..మండల పరిషత్తులలో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచి పోవడంతో..పాలన దుర్భరముగా మారింది.గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాల విషయం ఎలా ఉన్నా..ప్రజల కు కనీసం సదుపాయాలను కూడా కల్పించలేకపోతున్నారు.ప్రజల నుంచి వసూల య్యే పన్నులతోనే కార్మికుల వేతనాలు..అత్యవసర పనులు చేపడుతుండటం గమ నా హారం.




## ఘనంగా సత్యసాయిబాబా జన్మదినోత్సవ వేడుకలు





దమ్మపేట, నవంబర్ 23 (ప్రభాతవార్త):

మండల కేంద్రం దమ్మపేట గాంధీబొమ్మ సెంటరులో గల సత్యసాయిబాబా భజనా మందిరంలోశ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ జన్మదినోత్స వాలు ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. సత్యసాయిబాబా జన్మదినోత్స వం పురస్కరించుకొని భజనామందిరంలో ఉదయం 9గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి సామూహికవ్రతాలు నిర్వహించగా పలువురు దంపతులు పాల్గొని వ్రతాలను జరిపారు.మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమంనునిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా భజన కమిటీఆధ్వర్యంలో మందిరంలో సాయంత్రం సత్సంగం, కేక్ కటింగ్ కార్యక్రమాలనుజరిపారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది సాయి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రాధాన్యతనిస్తుంది



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 (ప్రభాతవార్త):

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే జారెఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారెఆదినారాయణ పర్యటించారు. ఈ క్రమంలో ముందుగా స్థానిక శ్రీ సత్యసాయి బాబామందిరంలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి భక్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం మండలంలోని వినాయకపురంలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలోభాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం తరపున చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే జారె పలువురు మహిళలకుస్వయంగా చీరలు అందజేశారు. మహిళలఅభ్యున్నతికి వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి మహిళా సంఘాలు ఎంతగానోతోడ్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొస్తున్న పలుసంక్షేమ పథకాల గురించి వివరించారు. అన్ని రంగాలలో మహిళలు మరింతగాఅభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. ఈకార్యక్రమాలలో నాయకులు జూపల్లి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ వైస్చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వాసం రాణి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల దరిచేరేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

కారేపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు దరి చేరేలా చూస్తానని నియోజకవర్గంలో సింగరేణి మండలానికి సాగునీరు అందిస్తానని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలపరిధిలోని పోలంపల్లి భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ఆదివారం డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు ఎలాంటి వ్యాపారాలు లేవని ప్రతినిత్యం నియోజకవర్గ అభివృద్ధి లక్ష యంగా కృషి చేస్తూ కేవలం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్నట్టు తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ డ్వాక్రా గ్రూప్ మహిళలకు



12612 చీరలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో 5 మండలాల్లో నాలుగు మండలాలకు సాగునీటి సమస్య లేకుండా చేశానని మిగతా రెండు సంవత్సరాల కాలంలో సింగరేణి మండలానికి గోదావరి నీరు అందేలా చూస్తానని తెలిపారు. వైరా నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్ సర్వీసు సన్న బియ్యం రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలను విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో పది సంవత్సరాలు దాటిన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేయలేదని నేటి ప్రజా ప్రభుత్వం వందలాది కుటుంబాలకు రేషన్ కార్డులను సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఈ రమేష్ సీసీ అపర్ణ ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్ అడ్డగోడ ఐలయ్య సొసైటీ డైరెక్టర్ హీరాలాల్ ధారావత్ భీముడు హేమలత బాలాజీ పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ జి కళ్యాణ్ జి నవీన్ ధరావతులాలు అజ్మీర సోమల అజ్మీర సోమ్లా లాకావత్ రమేష్ గ్రామ దీపికలు సంగీత రామ కోటమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



కారేపల్లి. నవంబర్ 23 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని గుంపలగూడెం గ్రామానికి చెందిన తిప్పారపు వీరబాబురమాదేవి ల కుమార్తె ఐశ్వర్యఅవినాష్ ల వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న, మంద రాము,చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఎర్రబెల్లి రాము, పాటమ్మ నాగేంద్రబాబు,అందే స్వామి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులను ఆదుకుంటాం

వైరా టౌన్ నవంబర్ 23 (ప్రభాతవార్త)



వైరా లయన్స్ క్లబ్ ఆ ధ్వ ర్యం లో ఆదివారం లయన్స్ క్లబ్ కంటి ఆస్పటల్ నందు తల్లాడకు చెందిన గార్లపాటి ఏసుకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో ఆయన చేతులు మీదుగా ట్రై సైకిల్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులను ఆదుకున్నామని వారి కావలసిన ట్రై సైకిల్స్ ను లయన్స్ క్లబ్ నుండి ఎంతోమందికి అందించామని తెలిపారు. అర్హులైన నిరుపేదలను ఆదుకోవడంలో వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ కుటుంబా నికి రూ.2 లక్షలు సహాయం

కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బాసిత్ నగర్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ధారావత్ బాలాజీ కుటుంబానికి అతని తోటి 2009 బ్యాచ్ మెంట్స్ అందరూ సొసైటీగా ఏర్పడి వారి కుటుంబానికి



రూ. 2లక్షలు ఆదివారం ఆర్థిక సహాయంగా అందజే శారు.తొలుత బాలాజీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.వారి సేవల ను కొనియాడారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.బాలాజీ మృతి తీరనిలోటు అని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఆంజనేయులు, జంపయ్య, వీరన్న,కృష్ణ, నరేష్,హరి,సందీప్,మాధవ్,సుధాకర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగబోయిన పాపారావుకు సన్మానం.

ఏన్కూరు,నవంబర్ 23, ప్రభాత వార్త :



మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన సా గ బో యి న పాపారావుకు డాక్ట రే ట్ పొందడం పట్ల మండలంలో పలువురు హర్షం వ్య క్తం చేశారు.సాగబోయిన పా పారావు చిన్ననాటి నుండే పేదరికం కావడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివారు.పా పారావు తన స్వగ్రామమైన మండల పరిధిలోని కేసుపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యా బోధన పొందాడు.కొంత కాలం అదే గ్రామంలో మేకల కాపరిగా సాగించాడు.అనంత రం పదవ తరగతి ఆశ్రమ పాఠశాలలో చదువుకున్నారు.పాపారావు ఇంటర్ చదివేం దుకు పాఠశాలలో చేరాడు. పై చదువుల నిమిత్తం పట్నం వెళ్లి పేపర్.. అక్కడ పాల ప్యాకెట్లు ఇంటింటికి వేస్తూ..టెలిఫోన్ బూతుల్లో పనిచేస ్తుకుంటూ చదువుకున్నా డు.అలా చదువుకుంటూ ఉస్మానియాలో డాక్టరేట్ పొందడం చాలా సంతోషకరమ ని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాపారావుకు మండల పరిధిలోని ఆరికాయ లపాడు గ్రామానికి చెందిన వాసిరెడ్డి నాగేశ్వరరావు.. తోటకూర వెంకటేశ్వరావుతో పాటు పలువురు ఆయనకు శాలువాతో సన్మానించి స్వీట్లు పెట్టి శుభాకాంక్షలు తె లిపారు.

## నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలి

కారేపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, టి యు సిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా అధ్యక్షులు జోగానాగేశ్వరరావు ధారావత్ సక్రు డిమాండ్ చేశారు. సింగరేణి మండలంటేకులగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన టి యు సి ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో హడావుడిగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల తీసుకొచ్చిందన్నారు. సవరణ జీవోను వెంటనే ఉపసంహరించుకో డిమాండ్ చేశారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం త్యాగాలు ఆందోళనలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూలుకోవటం దుర్మార్గమైన చర్యని అన్నారు .,కార్మిక అగ్ర జ్వాలాలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిన బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు వేగవంతం చేశారని విమర్శించారు ,.దీనిలో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు, జారీ చేసిన జీవోలను వెంటనే ఉపసరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కోడ్ అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతో పాటు సంఘం పెట్టుకునే హక్కు కూడా అనేక ప్రయోజనాలను కోల్పోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేయటం కోసమే ఇలాంటి చర్యలకు పూనుకుందని వారు అన్నారు. ఈ చర్యల వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయని అసంఘటితరంగా కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు కోల్పోతారన్నారు. లేబర్ కోడ్ వలనవేతనాలనే పదానికి కొత్త నిర్వచనం ఇస్తున్నారని ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు. భూక్య రమేష్, బండారి కోటేష్, భద్రం, కేలోత్ రాజు, దశరథ్, ఏ అనిల్, బొర్ర వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థు లు.



ఏన్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రైబల్ మీట్ క్రీడా పోటీల్లో మండల పరిధిలోని మూల పోచా రం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో అసాధారణమైన ప్రతిభను కనబరిచి వివిధ క్రీడా పోటీలలో రా ష్ట్ర స్థాయికి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనారు.పాఠశాలలో అనంతరము ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు..సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ...భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ యందు ఇటీవల జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మాల పోచారం పాఠశాలకు చెందిన వి ద్యార్థులు తొమ్మిది మంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని వారిని ప్రశంసిస్తూ అభినందించారు.పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి.ఈ.టీ)అజ్మీర సుస్మిత కృషి ప్రశంసనీయమని కొనియాడారు.క్రీడలు నిజ జీవి తంలో శారీరక ఆరోగ్యం.. మానసిక ప్రశాంతత..శారీరక దారుణ్యానికి దోహద పడ తాయన్నారు.విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి దేశం గర్వించ దగ్గ పౌరులు గా ఎదగాలని వారు కోరారు.డిసెంబర్ నెలలో ఏటూర్ నాగారంలో జరిగే రాష్ట్ర స్థా యి క్రీడల్లో చక్కటి ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు.అం డర్ 17 కబడ్డీ క్రీడా పోటీల్లో బి.మున్నా..కే.దేవ..బి.మహేందర్..అండర్ 14 కబడ్డీ క్రీడా పో టీల్లో బి.అ ఖిలాష్.. బి.ప్రసాద్..ఆర్.కృష్ణ మణికంఠ..అండర్17 వాలీబాల్ క్రీడా పోటీ ల్లో బి.నందు కుమార్..అండర్17 చెస్ పోటీల్లో కే.నరేష్..అండర్14 చెస్ పోటీలలో యస్.విజయ్..క్యారం బోర్డ్ పోటిల్లో బి.వేణుగోపాల్..లాం గ్ జంప్ పోటీ ల్లో కె.దేవ..100 మీటర్ల పరుగు పందెంలో బి.నందు కుమార్ లు ఎంపికైన్నారు.ఎం పికైన విద్యార్థులను డిప్యూటీ వార్డెన్ బి.రవి,పిఈటీ ఏ.సుస్మిత,ఉపాధ్యాయులు బి.శోభన్,బి.సిం గ్యా,బి.రవి,వి.రమేష్, జె.నాగేశ్వరరావు, యం.చందర్ రావు,డి.వెం కటరమణ,హరి యానాయక్,ఉష శ్రీ,పి.శ్రీనివాస్,శ్యామల,సౌందర్య అభినందించారు.

## ఖాన్ అకాడమీలో ప్రత్యేక గుర్తింపు పొందిన కేజీబీవీ.

కారేపల్లి: నవంబర్ 23 ప్రభాతవార్త

ఖాన్ అకాడమీకి సంబంధించి ప్రగతి నివేదికలో కారేపల్లి కస్తూరిబావిద్యాలయం ప్రత్యేక గుర్తింపు పొందటమే కాకుండా సదస్సులో ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్యను శనివారం ఘనంగా సన్మానించారు. సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ జి. ఝాన్సీ సౌజన్య ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ,ప్రపంచస్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన లాభాపేక్ష లేని సంస్థ ఖాన్ అకాడమీ(డిజిటల్ లెర్నింగ్)ఈ విద్యా సంవత్సరం నుండి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలల్లో ప్రవేశపెట్టారు..ఈ పాఠశాలలను అంతర్జాతీయ విద్యను అందించే ఒక ఉన్నతనాణ్యత విద్యాలయాలుగా రూపొందించడమే కాకుండా, ఇంటర్నేషనల్ బాకలరేట్(ఐబీ), పాఠ్యాంశాలకు అనుగుణంగా, నైతిక విలువలు,నాయకత్వం, సృజనాత్మకత విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన ఉద్దేశం.ఈ అకాడమీలో ఆధునిక సౌకర్యాలు,విభిన్న విద్యా కార్యక్రమాలు రెసిడెన్షియల్ విద్య కూడా అందుబాటులో ఉన్నాయి.అత్యున్నత ప్రమాణాలతో, నిపుణులచే సృష్టించబడిన ఖాన్ అకాడమీ యొక్క విశ్వసనీయమైన పాఠాలు మరియు అభ్యాసాలు, సైన్సు ను,గణితాన్ని ఆసక్తికరంగా కవర్ చేస్తాయి.వీటన్నింటినీ విద్యార్థులు ఉచితంగా ఉపయోగించుకోవచ్చు.అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లలో గడిచిన ఆరు నెలల కాలంలో ప్రగతి నివేదికను చూడగా మూడు పాఠశాలలు ఎంపిక కాగా అందులో కారేపల్లి కేజీబీవీ రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో 100 శాతంతో మొదటి స్థానంలో నిలిచింది.దీంతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఎస్ ఓ ఝాన్సీ సౌజన్యని ఆహ్వానించి సన్మానం చేసి సత్కారం అందజేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ పథకాలు...

**- 36 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో అందిస్తున్నామని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆదివారం సత్తుపల్లి,ఏన్కూరు ,పెనుబల్లి, మండలాలకు చెందిన 114 మంది లబ్ధిదారులకు 35 లక్షల 79 వేల 500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు తోపాటు ప్రజల అవసరమైనటువంటి పనులను సకాలంలో ప్రజలకు అందజేస్తూ ఈ రెండేళ్ల కాలం మీ ఆశీస్సులతో దిగ్విజయంగా ముగిసిందని ఆమె అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదింటి కళ సాకారం చేశామని, అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి నెల సన్నబియ్యం ఇచ్చిన దేశంలో ఎక్కడా అమలు గాని ఈ పథకం తెలంగాణలోనేఅమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు కు అనుకోని విధంగా వివిధ రకాల వ్యాధులు చొకి కార్పొరేటు వైద్యశాలలో వైద్యం చేయించుకొని డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఈ నిధులు కొంతమేర వారికి ఆర్థికంగా



తోడ్పాటు కల్పిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి పట్టణంలో 20 మందికి 6 లక్షల 26 వేల500 రూపాయలు, మండలంలో 31 మందికి 9 లక్షల42, వేలు, ఏన్కూరు మండలంలో 29 మందికి 11 లక్షల 54వేల 500 రూపాయలు, పెనుబల్లి మండలంలో 33 మందికి 10 లక్షల 78 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఇందిరమ్మ పాలల్లో ప్రజలకు మేనిఫెస్టోలో ఉన్నవి, లేనటువంటివి సైతం ప్రజలకు సకాలంలో అందిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజా చౌదరి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, పెనుబల్లి, ఏన్కూరు , మండల పార్టీ అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు చంద్రశేఖర్ రెడ్డి దొడ్డ శ్రీనివాసరావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, ఎండి కమలపాషా, కంటే నాగలక్ష్మి ఘ, మానుకోట ప్రసాద్, పింగళి శామ్యూల్, పార్టీ కార్యకర్త లు నాయకులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.




## సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం...

**- పోతురాజును సన్మానించిన సారస్వత పరిషత్...**

**సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త :**



నా కుటుంబ నేపథ్యం, సమాజంలో చూసిన సంఘటనల ఆధారంగా కథలు రాసానని నాన్నే నాహీరో పుస్తకాన్ని రాసిన బాల కవి ఆవుల పోతురాజు అన్నాడు. తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాదు లో ఆదివారం జరిగిన కోదూరు శాంతమ్మ స్మారకబాలలసాంస్కృతికోత్స వం లో పోతురాజు బాల అతిథిగా పుస్తక రచయితగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పోతురాజు మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తనకు సమాజంలోని సంఘటనలు కథలు రాసేలా ప్రోత్స హించాయని చెప్పారు. బాలల సాంస్కృతికోత్స వంలో భాగంగాతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో పుస్తకాలు రాసిన తొమ్మిది మంది బాల కవులలో ఒకరిగా ఖమ్మం జిల్లా,సత్తుపల్లి నుండి పోతురాజు పాల్గొని బాల కవుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతురాజు ను తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరిశివారెడ్డి,జె.చెన్నయ్య,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రతిపాక మోహన్,నిర్వాహకులు గరిపెల్లి అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## సామినేని రామారావు హంతకులను తక్షణమే అరెస్ట్ చేయాలి

**- 25న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి**

**- సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్**

**పెనుబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**

సిపిఎం నేత సామినేని రామారావు ను హత్య చేసిన హంతకులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం వి ఎం బంజర్ సిపిఎం కార్యాలయంలో సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాదినేని మాట్లాడుతూ రామారావు హత్య జరిగి 25 రోజులు గడిచిన హంతకులను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రామారావును కాంగ్రెస్ నాయకుల హత్య చేశారని ఫిర్యాదు చేసిన పోలీసులు సిపిఎం నాయకులను విచారణ పేరుతో వేధించడం ఉపముఖ్యమంత్రి బట్టి ప్రోద్బలం ప్రత్యక్షంగా కనపడుతుందన్నారు. హంతకులను అరెస్టు చేయాలని ఈనెల 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు



రామారావు హత్యను తీవ్రంగా ఖండించడంతోపాటు దోషులను వెంటనే అరెస్టు చేయాలని జరగనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ చేయడంతో పాటు బిజెపి, కాంగ్రెస్ మినహా కలిసి వచ్చే అన్ని పార్టీలతో కలిసి ఎన్నికలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్న వ్యతిరేక చట్టాల వల్ల అసంఘటితరంగా కార్మికులకు, వ్యవసాయ రంగ కార్మికులతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు జాజిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు గాయం తిరుపతిరావు సర్వేశ్వరరావు జగన్ మోహన్ రావు,జాజిరి జ్యోతి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, ,డివిజన్ కమిటీ సభ్యులు రావుల రాజాబాబు, పాకలపాటి ఝాన్సీ, పులి కృష్ణయ్య పకీరమ్మ పాల్గొన్నారు.

## నేడు కల్లూరు మండలం లో మంత్రి తుమ్మల పర్యటన

**కల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:**

నేడు కల్లూరు మండలం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు దారుకా బంజారలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ, ఉదయం 11:30 గంటలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ( వేదిక కల్లూరు మార్కెట్ యార్డ్ ), ఉదయం 12:30 గంటలకు తల్లాడ, కల్లూరు మండలా ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణి కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ మండల నాయకులు తెలిపారు. కావున మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళా సభ్యులు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, కల్లూరు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొనగలరని వారు కోరారు.

## మహిళలు ఆర్థికంగా రాజకీయంగా బలంగా ఎదగాలి....

**- ఇందిరమ్మ చీరలు పంపిణీలో ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త :**



మహిళలు ఆర్థికంగా రాజకీయంగా బలంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మహిళలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్ లో ఆదివారం సత్తుపల్లి , పెనుబెల్లి, ఏం సూర్రు మండలాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మహిళగా పేరుపొంది దేశానికి తొలి మహిళ ప్రధానిగా అయిన స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ నాడు ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేడు గ్రామాల్లో కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు గుర్తు చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే ధ్యేయంగా ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తల పెట్టుకున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి ప్రజా పాలన అందిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని మహిళలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలోడీఆర్డిఓ సన్యాసయ్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్లు పున్నం సత్యనారాయణ, మాణిక్యరావు, సత్తుపల్లి, కల్లూరు, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, చంద్రశేఖర్ రెడ్డి, పి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, గాదే చెన్నారావు, కమలపాషా, పింగళి సామేలు ,మానుకోట ప్రసాద్, మూడు మండలాలకు చెందిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు హాజరైన వారిలో ఉన్నారు.

## వేంసూరులో ఈనాడు రిపోర్టర్ మూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల

**వేంసూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

వేంసూరు మండలంలో ఈనాడు దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న మూర్తి సతీమణి ఇటీవల స్వర్గస్తులైనారు.ఆదివారం రోజు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి,స్వర్గీయ కర్లపూడి హైమావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల.సోమిరెడ్డి,మహమ్మద్.ఫైజుద్దీన్,తుమ్మల అభిమానులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## చీరల పంపిణీ కార్యక్రమంను విజయవంతం చేయండి

### ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చీరల పంపిణీ కార్యక్రమంను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెన్నుపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పేరుతో అందించే చీరలను సోమవారం పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. 18 ఏళ్ల దాటిన యువతులకు కూడ చీరలు అందించనున్నట్లు చెప్పారు. మండలం లోని అనంతనగర్, కోరట్లగూడెం, చెన్నారం తదితర గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఈ సందర్భంగా కోనాయిగూడెం లో వివిధ పార్టీలకు చెందిన పలు




కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా చీరల పంపిణీ, పార్టీలో చేరికలు జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హజరు కావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పాకనాటి కన్నారెడ్డి. కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినపాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్

*తిరుమలాయపాలెం, నవంబర్ 23 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన ప్రజా వైద్యులు ఆర్.ఎం.పి అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అక్కినపల్లి కృష్ణ, ఉపేంద్ర దంపతుల కుమారుడైన అక్కినపల్లి ప్రణయ్ కుమార్, ప్రవల్లికల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం



కాకరవాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ అన్నం లింగారెడ్డి, విజయ ల కుమార్తె కావ్య రెడ్డి, అంజిరెడ్డి వివాహం సూర్యాపేట జిల్లా, ఆత్మకూర్ మండలం నెమ్మికల్ గ్రామంలో శుభం ఫంక్షన్ హాల్ దండు మైసమ్మ గుడిలో జరిగిన వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి (బానోత్ రవి) జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్, మాజీ సర్పంచ్ వీరబోయిన శీను, మంచ నాయక్, స్టాలిన్ రెడ్డి, దొండేటి అశ్విని కుమార్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, పసలాది సత్యనారాయణ, తాత రవీందర్, చామకూరి సునీల్, చిట్టి, గోకినపల్లి వెంకటేశ్వర్లు, గోకినపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు...

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూసుమంచి మండలం లాల్ సింగ్ తండాకు చెందిన భూక్య బాలు(49), భూక్య రవి అనే ఇద్దరు వ్యక్తులు ఖమ్మం నగరంలో పురుగుమందులు కొనుక్కొని కూసుమంచి వెళుతుండగా మార్గ మధ్యలో కోదాడ క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి వచ్చి లారీ అతివేగంగా ఢీకొట్టడంతో బాలు అక్కడికక్కడే మృతి చెందారు. రవికి తీవ్ర గాయాలు ఇవ్వడంతో చికిత్స కోసం తరలించారు. బాలు కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రచార జాతకు ఘనస్వాగతం పలకాలి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

నేడు కూసుమంచి వద్దకు చేరుకోనున్న ప్రచార జాతకు ఘన స్వాగతం పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని



వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మి డకంటిచ్చిన వెంకటరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై నల్లగొండ నుంచి బస్సు జాత ఖమ్మం నగరానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని సిపిఐ శాఖల నుంచి కామ్రేడ్స్ పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా శతాబ్ది వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఇది ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి దక్కిన గౌరవంగా కొనియాడారు. కావున సిపిఐ శ్రేణులు ఊరు, వాడలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి వేడుకకు కుటుంబ సభ్యులతో సహా కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు ఘనపరపు వీరయ్య, షాబాదు సైదిరెడ్డి, కోటా శ్రీనివాసరెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

## దండి సోదరుల రూ. లక్ష విరాళం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అందజేత

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

సిపిఐ 100 ఏళ్ల వేడుకకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోదరులు అమరజీవి దండి భాస్కర్, దండి రంగారావు కుటుంబ సభ్యులు రూ. లక్ష విరాళాన్ని జిల్లా పార్టీకి ఇచ్చారు. ఈ నగదును దండి సురేష్ తన కుమార్తె, అల్లుడు, భార్య చేతుల మీదుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ కుటుంబ సభ్యులకు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి , రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.







## మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం.....

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ...

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మండలంలోని బైపాస రోడ్ వద్ద గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు జిల్లా కలెక్డర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత రూరల్ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన



ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి అందజేయాలన్నారు. గ్రామాల్లో అర్హులైన అందరికి తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఏలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందన్నారు. జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా, మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు పిల్లి రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికే ఇందిరమ్మ చీరలు పంపిణీ.

*ఏన్కూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రేపల్లె వాడ గ్రామంలో ఇంటికే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పం పిణీ చేశారు. ఈ సందర్భంగా నిమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..మహిళల అభి వృద్ధికి రే వంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని..మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్ర భుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణన్ని కల్పించిందని తెలిపారు. సొంత ఇ ల్లు లేని మహిళలకు ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా ఇల్లు మంజూరు చేస్తుందని ఆ యన వివరించారు. మహిళలఆర్థిక అభివృద్ధికి..ఉన్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుం దని ఆయన అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని తె లిపారు. ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం పట్ల పలువురు..మహిళలు హర్షం వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర్ సురేష్, సామెలు, ప లువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం..

- దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం..
- డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ..
- ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ,1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యత నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. ఖనిజ సంపదలకు పుట్టినిల్లుగా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కె. సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వరప్రసాదం.. పాపకొల్లు అటవీ ప్రాంతం..

- నారేప, వెదురు, విలువైన వృక్ష సంపదకు నిలయం..
- అటవీ ప్రాంత రక్షణ కోసం మరిన్ని చర్యలు అవసరం





**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 23:** మండల పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతం. ఒకప్పుడు కాకులు కూడా దూర లేనంత దట్టమైన అడవులు కలిగిన ప్రాంతం. పాపకొల్లు అటవీ ప్రాంతానికి ఓ ప్రత్యేకత ఉండేది. రాజారావుపేట, పాపకొల్లు, గుండ్లరేవు, బేతాళపాడు గ్రామాల సమీపం వరకు అడవులు ఉండేవి. ఈ అడవుల్లో ఎన్నో రకాల వృక్ష జాతులు దట్టంగా ఉండేవి. రాజారావుపేట నుంచి ఏనుకూరు మండలంలోని కేసుపల్లి వరకు మరింత దట్టంగా అడవి విస్తరించి ఉండేది. కాలక్రమేణా అటవీ ప్రాంతం విస్తీర్ణం తగ్గిపోయింది. నిరుపేద కుటుంబాల జీవన మనుగడ కోసం ప్రభుత్వాలు సాగు కోసం అటవీ భూములను అప్పగించారు. ఇంకా వేల ఎకరాల విస్తీర్ణంలో పాపకొల్లు అటవీ ప్రాంతం ఇప్పటికీ ఉంది. ప్రధానంగా రాజారావుపేట, పాపకొల్లు ప్రాంతంలోని అడవుల్లో నారేప, వెదురు వృక్ష సంతతికి ప్రసిద్ధిగా పేరు ఉంది. అడవుల్లోని ఎత్తైన గుట్టల సమూహంపై ప్రసిద్ధి చెందిన నారేప వృక్ష సంపద మానవాళికి వరప్రసాదం లాంటిది. ఇదే ప్రాంతంలో వెదురు జాతి కూడా విస్తరించి ఉండేది. మార్కెట్లో అప్పుడు నారేప, వెదురుకు మంచి డిమాండ్ ఉంది. సరిగ్గా 15 ఏళ్ల క్రితం వరకు అడవుల్లో కలప మాఫియా ఈ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. నారేప చెట్టు కలపకు మంచి డిమాండ్ ఉండటంతో మాఫియా ముఠాలు అప్పట్లో అడవుల్లోనే తిష్ట వేశాయి. నారేప చెట్టు చాలా బలమైనది, ఇది ప్రకృతి విపత్తులను సైతం తట్టుకుంటుంది. తడిసినా లేదా ఎండినా పాడవదు. చెదలూ, పగుళ్లు రాకుండా ఎన్నాళ్లైనా చెక్కుచెదరకుండా ఉంటుంది. ఈ చెట్టు తక్కువ కొమ్మలతో నిటారుగా పెరుగుతుంది. ఆధ్యాత్మికంలోనూ నారేప చెట్టుకు ఎంతో విలువ ఉంది. ఆలయాల ధ్వజస్తంభాల తయారీకి అత్యంత ప్రాముఖ్యం పొందిన చెట్టు కూడా ఇది. ఇంతటి విలువైన వృక్షజాతి కావడంతో అక్రమార్కులు కొందరు కొన్నేళ్లపాటు ఇక్కడి చెట్లను నరికి దూరప్రాంతాలకు కలపను తరలించి కోట్లు గడించారు. ఇప్పటికీ అటవీ ప్రాంత గుట్టలపై నారేప వృక్షజాతి విరివిగా ఉంది. దీంతో పాటు వెదురు చెట్లు గుమ్ములు గుమ్ములుగా ఆ ప్రాంతమంతా విస్తరించి ఉండేవి. నాణ్యమైన వెదురు కావడంతో ఈ ప్రాంతం నుంచి అక్రమంగా తరలించుకుపోయారు. అప్పట్లో అటవీ ప్రాంత రక్షణ కోసం పని చేసిన కొంతమంది అటవీ ఉద్యోగులు కూడా అక్రమార్కులతో కుమ్మక్కైన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఒంటిబోళ్ళు, పాలకాలగుట్ట, సూదిగుట్ట, పచ్చారిబోళ్ళు, బొల్లిగుట్ట, కాట్రబోళ్ళు గుట్టల ప్రాంతమంతా ఓ అటవీ సామ్రాజ్యం. ఈ ప్రాంతంలోని మానవాళికి ప్రకృతి వరప్రసాదమైన నారేప, వెదురు వృక్ష సంపదను కాపాడేందుకు అటవీశాఖ మరిన్ని శాఖాపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# సేంద్రియ పంటల్లో సమృద్ధిగా పోషకాలు



- సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు
- ట్రైనీ కలెక్టర్ మురళి
- ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన



**కొత్తగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త:** సేంద్రియ పద్ధతిలో పండించిన పంటల్లో సమృద్ధిగా పోషకాలు ఉంటాయని ట్రైనీ కలెక్టర్ మురళి తెలిపారు. ఆదివారం పాల్వంచ మండలం పేట చెరువు ప్రాంతంలో ఉన్న చరిత ఆర్గానిక్ ఫుడ్ తయారీ కేంద్రాన్ని, సుజాత్నగర్లోని రవి హైబ్రిడ్ సీడ్స్ విత్తన పరిశోధనా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్బుక్ రూపకల్పనకు ఇండియా హౌస్ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చరిత ఆర్గానిక్ ఫుడ్ లో సేంద్రియ ఉత్పత్తుల ప్రత్యేకత, తయారీ విధానాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సుజాత్నగర్లోని రవి హైబ్రిడ్ సీడ్స్ విత్తన పరిశోధనా కేంద్రాన్ని కూడా సందర్శించిన ట్రైనీ కలెక్టర్ అక్కడి పరిశోధకులతో కలిసి పలు శాస్త్రీయ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ... సేంద్రియ, జీవ ఆధారిత వ్యవసాయ పద్ధతులను ఆచరించడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో మానవుల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించడం వల్ల హానికర రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గి, నేల భూసారం క్షీణించకుండా సంరక్షణ కలుగుతుందని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం పర్యావరణానికి, నేల ఆరోగ్యానికి, భూముల దీర్ఘకాలిక ఉత్పాదకతకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. పాడి పరిశ్రమ, పశుపోషణను వ్యవసాయంతో అనుసంధానించడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పంటలకు సహజంగా పోషకాలు అందించే జీవ ఎరువులు, సేంద్రియ పదార్థాలు వాడడం ద్వారా తెగుళ్లు, కలుపు మొక్కలను రసాయనాలు లేకుండా నియంత్రించవచ్చని చెప్పారు. నేల-నీరు కాలుష్యం తగ్గి, నేలలో సూక్ష్మజీవులు సజీవంగా ఉండేలా చేస్తుందని, ఫలితంగా స్థిరమైన దిగుబడులు లభిస్తాయని మురళి పేర్కొన్నారు. ప్రకృతి సేంద్రియ సాగును విస్తృతంగా ప్రోత్సహించి, రైతులకు సరైన మార్గదర్శకత అందించేందుకు అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.